VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 202 | విజయవాడ 17—11—76 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పత్రికనను

1898 నుండి ప్రసిద్ధి గాంచినది పండితులు డి.గోపాలాచార్యులవారి జీవామృతం ఆరోగ్యమునకు - బలమునకు ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 106 జి.ఎన్.రోడ్ మదరాసు,17

సోవియట్ - యుగోస్లావియా మైత్రీ సంబంధాల పటిష్టత : బెల్గ్రేడ్ లో బ్రెజ్నెవ్ ఉద్ఘాటన

బెల్గ్రేడ్, నవంబరు 16

యుగోస్లావియాను ఆక్రమించాలనే ఉద్దేశం సోవియట్‌కులేదని, ఇది పట్టుమాన వృద్ధింపజేసిన కాకమ్మ కథలి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శిలియొనిడ్ బ్రెజ్నెవ్ నేడు యిక్కడ తన గౌరవార్థం యుగోస్లావియా అధ్యక్షులు జోసెఫ్‌బ్రోజ్ టిటో ఏర్పాటుచేసిన విందులో అన్నాడు.

"మీతోగలమామంచి సంబంధాలను కలుషితం చేయ పూనుకోవడం వక్రమార్గం కొన్ని ప్రాంతాలలో ఇటీవల ఒక నరదాగా వుందని" బ్రెజ్నెవ్‌అన్నారు.

యుగోస్లావియాను రక్షణ లేనటువంటి పాన అయిన రెడ్ రైడింగ్ హుడ్‌గానూ, సోవియట్‌ను ముక్కులు ముక్కలు చీల్చితినేందుకు సిద్ధంగా వున్న క్రూరమైన తోడేలుగానూ చూపేందుకు ఈ కాకమ్మ కథల రచయితలు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ కాకమ్మకథల అంతరార్థమేమిటో తెలియదు. సోషలిస్టుదేశాలమధ్యఉండే సంబంధాలనుఅర్థంచేసుకోవడంలోతప్పైన కావచ్చు లేదా నిరంతరంగా ప్రచారంతోపెట్టే అబద్ధాన్ని ప్రజలు నమ్మేస్తారనే దుష్ట అభిప్రాయమైనా కావచ్చునని బ్రెజ్నెవ్ వివరించారు.

యుగోస్లావియాతో స్నేహసంబంధాలను పూర్తి సమానం పరస్పర గౌరవం పరిధువిశ్వాసం, ఒకరి అంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకుండా పుండే ప్రాతిపదికపై అభివృద్ధి పరచుకునేందుకు పటిష్టం చేసుకునేందుకు సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తోన్నదని బ్రెజ్నెవ్ అన్నారు.

సోషలిస్టు నిర్మాణంలో సోవియట్, యుగోస్లావియాల మధ్య తేడాలున్నప్పటికి సోవియట్. యూగోస్లావియాల సంబంధాలను యింకా ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధి చేసుకునేందుకు పటిష్టమైన పునాది వుందని బ్రెజ్నెవ్ అన్నారు.

సోవియట్ యూనియన్,యుగోస్లావియాలలో సోషలిస్టు, కమ్యూనిస్టు నిర్మాణ నిర్దిష్ట సమస్యల పరిష్కారం మార్గాలు పలు విషయాల్లో విభిన్నంగా వున్నాయి. కాని మౌలికమైన సమస్యలైన కార్మికవర్గానికి కార్మిక ప్రజలందరికీ అగ్రభాగాన నిలిచే కమ్యూనిస్టుపార్టీ ప్రధానపాత్ర, సోషలిస్టు ప్రజాస్వామ్యాభివృద్ధి, శ్రామిక ప్రజల పాదార్థిక, ఆత్మిక అవసరాలను సంతృప్తి పరచేందుకు సామాజిక ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో రెండు దేశాలకు మార్క్సిజం - లెనినిజం సూత్రాలు ప్రాతిపదికగా వున్నాయి.

మన పార్టీల, మన ప్రజల స్నేహాన్ని అధికాధికంగా ప్రోదిచేసే మహోన్నతం ఈ మార్క్సిజం - లెనినిజంలోనే దినదినాభివృద్ధి చెందుకున్నాయని ఆయన అన్నారు.

స్నేహ సహకారాభివృద్ధిలో సోవియట్ యూనియన్, యుగోస్లావియాలు యిదివరకే ఎంతో సాధించాయి. గత ఐదుసంవత్సరాల్లో సోవియట్ యుగోస్లావియా వాణిజ్యం రెట్టింపు అయింది. ఇవుడే ప్రారంభమైన మూడవ పంచవర్ష వాణిజ్యం రెట్టింపుకన్నా మించే అవకాశాలు న్నాయని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రపంచ రాజకీయాల మౌలిక సమస్యలపై సోవియట్ యూనియన్ యుగోస్లావియాలు ఒకే విధమైన, సన్నిహితమైన వైఖరులు కలిగి వున్నాయని ఆయన అన్నారు.

టిటోతో ప్రసంగం

సోవియట్‌యూనియన్-యుగోస్లావియాల మధ్య సన్నిహిత సంబంధాలు అభివృద్ధికావడం రెండు దేశాల ప్రజలకు మాత్రమే ప్రాధాన్యత కల్గిన అంశం కాదనీ, శాంతి, చురుకైన శాంతియుత సహజీవన పోరాటానికి, సామాజిక ప్రగతి పోషణకు కూడా తోడ్పడిందని బ్రెజ్నెవ్ ప్రసంగానికి సమాధానంగా ఆధ్యక్షులు టిటో అన్నారు.

విజయవంతమైన మన సహకారం స్వాతంత్ర్య సూత్రాలపట్ల పరస్పర గౌరవం, అంతరంగిక అభివృద్ధిలోగల కలిసిన జ్ఞానపట్ల గౌరవం, అంతర్జాతీయ పరిస్థితిపై మన దేశాలు, మన పార్టీలకు గల యుక్తియుక్త వివక్షణ పునాదిపై అభివృద్ధి పడుతున్నాయన్నారు.

అంతర్జాతీయ పరిస్థితి యిప్పటికీ సంతృప్తికరంగా లేదని ఆయన అన్నారు.

బ్రెజ్నెవ్‌కు "స్వాతంత్ర్యయోధుడు" బిరుదు ప్రదానం

మార్షల్ టిటోచే

బెల్గ్రేడ్, నవంబరు 15

ప్రస్తుతం యుగోస్లావియాలో పర్యటిస్తున్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్‌కు యుగోస్లావియాలో అత్యంత ఉన్నతమైన సైనిక గౌరవానికి ప్రతీక అయిన "స్వాతంత్ర్య యోధుడు" అనే అవార్డు బహూకరించబడింది.

ప్రత్యేక ఉత్సవంలో యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో బహూకరించారు.

ఈ సందర్భంగా బ్రెజ్నెవ్ ప్రముఖ సోవియట్ చిత్రకారుడు గులజునోవ్ చిత్రించిన టిటో చిత్రపటాన్ని టిటోకు బహూకరించారు.

రెండో ప్రపంచ యుద్ధంలో సోవియట్ యూనియన్, యుగోస్లావియా, యితర దేశాలతోపాటు కలసి హిట్లర్‌కు వ్యతిరేకంగా తమ స్వాతంత్ర్యం, యూరప్‌స్వాతంత్ర్యం, మానవాళి స్వాతంత్ర్యంకొరకు పోరాడటాన్ని బ్రెజ్నెవ్ గుర్తు చేస్తూ ప్రసంగించారు.

అమెరికా వీటో

ఐ. రా. స, నవంబరు 15

ఐ. రా. స. సభ్యత్వానికి వియత్నాం పెట్టుకొన్న దరఖాస్తుపై భద్రతా సంఘంలో అమెరికా నేడు తిరిగి వీటో ప్రయోగించింది.

భద్రతా సంఘంలో రెండేళ్ళలో అమెరికా వీటో చేయడం యిది ఐదవసారి. భద్రతా సంఘంలో గల 15 దేశాలలో 14 దేశాలు వియత్నాంకు అనుకూలంగా ఓటు చేశాయి.

తన వీటోకు అమెరికా పాత కారణాన్నే పల్లవించింది. వియత్నాం యుద్ధంలో జీవిత తెలియకుండా పోయిన అమెరికా సైనికుల సంఖ్యను వియత్నాం తెలియజేయలేదనే సాకుతో నీటో చేసింది.

తొలుత చర్చల్లో భద్రతా సంఘంలోని సభ్యులు కొనటువంటి భారత్‌తో సహా పలు దేశాలు వియత్నాంకు తక్షణమే సభ్యత్వం మివ్వాలని వాదించాయి. వియత్నాం శాంతి కాముకదేశం. అందువల్ల అది ఐ. రా. స. సభ్యత్వానికి అర్హమైనదని ఈ దేశాలు వాదించాయి.

వియత్నాంకు సభ్యత్వం నిరాకరించడం విషాదకరమే అవుతుందనీ, ఐ. రా. స. పత్రంలోని అన్ని షరతులను సంతృప్తి పరచిన వియత్నాం సభ్యత్వానికి వ్యతిరేకంగా వీటో ప్రయోగించడం వింతగా వుంటుందని తొలుత భారత శాశ్వత ప్రతినిధి శ్రీ రిఖి జైపాల్ అన్నారు.

ఈ సమస్యపై అమెరికా వీటో వినియోగించకుండా వున్నచో ఐ. రా. స. ప్రతిష్ట పెరగడమే కాకుండా దాని ప్రతిష్టకూడా పెరుగుతుందని అన్నాడు. వియత్నాం సభ్యత్వానికి వ్యతిరేకంగా ఒక్కటొకటుకూడారాకూడదనిగత సంవత్సరం ఐ.రా.స. సర్వసభ్య సమావేశం చేసినప్రకటనను శ్రీ రిఖిజైపాల్ గుర్తు చేశారు.

"యుద్ధంలో పాడలెరియని సైనికులు అని అమెరికాచేస్తున్న ఆరోపణకు ఐ.రా.స వత్రానికి సంబంధంలేదనీ, అమెరికా ప్రతినిధి ప్రసంగం తన ప్రభుత్వ తప్పుడు, వసలేని వాదనలను సమర్థించుకునేందుకు చేసిన వృథా ప్రయాసేనని రాయబారి డిగ్రిలిగి అన్నారు.

అమెరికా వీటో మొదటిదనదనీ, ఏకపక్షమైనదనీ, అనుచితమైనదని పలుదేశాలు పలు రకాలుగా వర్ణించాయి.

ఐక్య వియత్నాంగా రూపొందిన తరువాత వియత్నాం ఈ సంవత్సరం ప్రారంభంలో ఐరాస సభ్యత్వానికి తిరిగి దరఖాస్తు చేసింది. ఈ సమస్య భద్రతా సంఘంలో సెప్టెంబరు నెలలో చర్చకు వచ్చింది. కాని అధ్యక్ష ఎన్నికల తరువాత సమస్యను పరిష్కరించడానికి తీసుకోవాలని ఫోర్డు ప్రభుత్వంచేసిన సూచనను వియత్నాం, దాన్ని అంగీకరించే దేశాలు అంగీకరించాయి.

44వ రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ధృవీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 16

నేడిక్కడ ప్రారంభమైన రాష్ట్ర శాసన సభ సాయంత్రం చర్చల అనంతరం పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును ధృవీకరించింది.

సభ్యుల చర్చలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చిన అనంతరంతీర్మానాన్ని సభ్యులు ధృవీకరించారు. నిర్ణయించిన సమయం కన్నా 10 నిముషాల ముందే శాసనసభ రేపటికి వాయిదా పడింది.

అంతకుముందు జరిగినచర్చలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ప్రజాస్వామ్యానికి పరిరక్షకులుగా తామే పట్టామన్నట్లు ఇర్రరు, ముగ్గురు సభ్యులు సవరణల వ్యతిరేక ప్రసంగాలను ప్రస్తావించి, "అది మాకు వుంది. దాని రక్షణకే ఈ మార్పులు. 28 సంవత్సరాల అనుభవంతో, చాలా ఆలస్యంగా చాలా చాలా చర్చించి తీసుకొని వస్తున్నాం" అని అన్నారు.

28 సంవత్సరాలుగా దేశంలో చెలరేగిన గందరగోళం తర్వాత సుప్రీంకోర్టు కన్నా పార్లమెంటే ఆధిక్యత అని నిర్ధారణ చేయడానికి ఈ సవరణలు తీసుకు వచ్చాం.

రాజ్యాంగం భగవద్గీత, ఖురాన్ వంటిది కాదు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇస్తుడు, ఎప్పుడూ మార్చాల్సి వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియజేశారు.

సవరణలపై వ్యతిరేకతలను ప్రస్తావించి, రాజా రామమోహన్‌రాయ్ సతీ సహగమనం వ్యతిరేకించినప్పుడు, కందుకూరి వితంతు వివాహాలను ప్రోత్సహించినప్పుడు గాంధీ మహాత్ముడు హరిజనుల దేవాలయ ప్రవేశానికి మద్దతు యిచ్చినప్పుడు వ్యతిరేకించిన వారు వున్నారని ఆయన జవాబిచ్చారు.

ఎన్నికలను ఒక సంవత్సరం వాయిదా వేయడాన్ని ఆయన సమర్థిస్తూ, ఈనాడు ఎన్నికలు నిర్వహిస్తే మాకే లాభం తప్ప మీకు లేదు. ఇప్పుడు నిర్వహించినా ఈ రాష్ట్రంలో మాకు మెజారిటీ వస్తుంది. అత్యవసర పరిస్థితి తొలగించకూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము ఈనాడు నడపగల ధైర్యం మాకుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

నేటి ఈ పరిస్థితికికారణం కోర్టులు తీసుకు వచ్చాయి. కార్యనిర్వాహక హక్కులనుకూడా చేజిక్కించుకోడానికి ప్రయత్నాలుచేస్తున్న సందర్భంగా వాటి పరిధిని నిర్ణయించాల్సి వచ్చిందన్నారు.

చర్చను అంతకుముందు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణముగిస్తూ, సోషలిజంను ధ్యేయంగాప్రకటించుకున్నంత మాత్రాన సోషలిజం రాదు. దీన్ని అధారంగా చేసుకొని గుత్త సంస్థలపై పోరాటం జరిపినప్పుడే అది సాధ్యమని చెప్పారు.

20 అంశాల అమలు పేరుతో ఎన్నికలు వాయిదా వేయడం సరయినది కాదన్నారు. ప్రజల అభిప్రాయాలకు విన్నంగా వ్యవహరిస్తే పలితాలు విన్నమే కాకుండా అభివృద్ధి నిరోధకులకు పుపయోగపడతాయని ఆయన హెచ్చరించారు.

రాజ్యాంగమౌలిక స్వరూపంలో మరికొన్ని మార్పుల ఆవశ్యకత

చర్చను ప్రారంభిస్తూ శ్రీ శ్రీకృష్ణ స్పష్టీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 16

దేశంలో నేడు వివిధ రాజకీయ శక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు పలితంగా ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణలు స్థూలంగా దేశ పురోభివృద్ధికి దోహదపడే సరైన మార్గంలో వున్నాయని నేడిక్కడ శాసన సభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీచేముల పల్లి శ్రీకృష్ణ స్పష్టీకరించారు.

పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును ధృవీకరించడానికి నేడిక్కడ ప్రారంభమైన శాసన సభ ప్రత్యేక సమావేశంలో దానికిసంబంధించిన తీర్మానంపై శ్రీ శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ కమ్యూనిస్టుపార్టి వైఖరివివెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సవరణ బిల్లు ధృవీకరణకై తీర్మానాన్ని అంతకు ముందు సభలో ప్రవేశపెట్టారు.

శ్రీ శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ మన శాసనసభకు పార్లమెంటుచేసిన బిలునుధృవీకరించే లేదా తిరస్కరించే అవకాశం వుంది. కమ్యూనిస్టుపార్టీగా మేము హృదయ పూర్వకంగా బలపర్చే సవరణలను అందులోఇంకా సమర్థించాల్సిన సవరణలను పూర్తిగాతిరస్కరించే మరికొన్ని సవరణలు ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ తీర్మానంలో వున్నాయని ఆయన చెప్పారు.

ఆదేశిక సూత్రాలలో 'సోషలిజం, సెక్యులరిజం' పదాలను చేర్చడం పట్ల అభినందిస్తున్నాం. అంతమాత్రాన ఈ రాజ్యాంగం సోషలిస్టురాజ్యంగా కమ్యూనిస్టు పార్టీ గతంలో పరిగణించలేదు, యిప్పుడు పరిగణించదు" అని శ్రీ శ్రీకృష్ణ అన్నారు. ఏ సోషలిస్టు రాజ్యాంగంలో, వ్యవస్థలో ఆస్తి హక్కు లేదు. దీన్ని రద్దు చెయ్యడానికి పనిచేసే హక్కు కల్పించడానికి మరికొన్ని పరిశ్రమలను జాతీయం చెయ్యడానికి రాజ్యాంగ మౌలిక స్వరూపం ఇంకా మార్చాల్సిన అవసరం వుందని శ్రీ శ్రీకృష్ణ వ్యక్తంచేశారు.

పవిత్రమైన సోషలిస్టు లక్ష్యాన్ని ఆమోదించుకున్నా తర్వాత కూడా నిర్ణయించేసు, సోషలిజం లేదని చెప్పేవారిపట్ల అప్రమత్తతగా మరో జన్మలో తిరిగి కలుసుకుంటామని వీరికి విశ్వాసం.

ట్రోత్సోలో ఒక యువకుణ్ణి హత్య చేసినందుకు గిర్‌మోర్‌కు మరణ దండన విధించారు. వచ్చేవారం క్షమాదాన సంఘం సమీక్షలో గిర్‌మోర్ తుది కోరికను పరిశీలిస్తాడు. ఈ సమీక్షలో మరణ దండనను యావజ్జీవ శిక్షకు మార్చవచ్చు; లేదా కేసును తిరిగి సమీక్షించాలని ఉత్తర్వు చేయవచ్చు. లేదా మరణ దండన అమలు చేయాలని కోర్టుకు నివేదిక చేయవచ్చు.

కోస్తాఆంధ్రకు తుఫాన్‌హెచ్చరిక

మద్రాసు, నవంబరు 16

మోంథా తుఫాన్ తాకిడి ఆంధ్ర కోస్తా ప్రాంతానికి తాకవచ్చు.

బంగాళాఖాతంలో గత సాయంత్రం మద్రాసుకు 760 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకరించివున్న వాయుగుండం తీవ్రమై నేటి సాయంత్రానికి మద్రాసుకు 170 కిలోమీటర్ల దూరానికి చేరుకున్నది. దేవు ఉదయం ఒంగోలు, మచిలీపట్నంల మధ్య తీరాన్ని దాటవచ్చు.

వచ్చే 48 గంటల్లో తమిళనాడులోని చెంగల్‌పట్, జిల్లాలోనూ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోనూ విస్తారంగావర్షాలుకురియవచ్చునని ఇక్కడి వాతావరణ పరిశోధన కేంద్రం తెలియచేస్తున్నది. గాలి 120 మొదలుకొని 140 కిలో మీటర్ల వేగముతో నేటి సాయంత్రం తీరప్రాంతాల్లో వీయవచ్చునని వాయుగుండం తీరప్రాంతాన్ని దాటినపుడు సముద్రపుటలలు మామూలుకన్నా రెండు మీటర్ల ఎత్తు ఎక్కువగా ఎగియవచ్చునని బులిటిన్‌లో పేర్కొనబడింది.

ఊరికంబంసుండి పెళ్ళి పీటలకు....

న్యూయార్క్, నవంబరు 16

ఉటా రాష్ట్ర జైలులో ఈనెల మరణ దండనకు గురికానున్న వ్యక్తి అతడు క్షణాలకు ముందు తనకు పెళ్ళిచేయాలని కోరుకున్నాడు.

21 ఏళ్ళ వయసుగల నికోల్ బారెట్‌ను పెళ్ళిచేసుకుంటానని ఖైదీ గారీ మార్క్‌గిర్‌మోర్ చెప్పాడు. గత జన్మలో ఇద్దరం కలిసి ఉండేఉంటామనీ చావు తర్వాత మరో జన్మలో తిరిగి కలుసుకుంటామనీ వీరి విశ్వాసం.

ట్రోంట్‌లో ఒక యువకుణ్ణి హత్య చేసినందుకు గిర్‌మోర్‌కు మరణ దండన విధించారు. వచ్చేవారం క్షమాదాన సంఘం సమీక్షలో గిర్‌మోర్ తుది కోరికను పరిశీలిస్తాడు. ఈ సమీక్షలో మరణ దండనను యావజ్జీవ శిక్షకు మార్చవచ్చు; లేదా కేసును తిరిగి సమీక్షించాలని ఉత్తర్వు చేయవచ్చు. లేదా మరణ దండన అమలు చేయాలని కోర్టుకు నివేదిక చేయవచ్చు.

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులపై చర్చకు శాసనసభ సమావేశం

సభ్యుల డిమాండ్‌కు శ్రీ ముఖ్యమంత్రి సుముఖత

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు నవంబరు 16

రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితిని చర్చించడానికి శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు యిక్కడ ప్రకటించారు.

నేడు యిక్కడ సమావేశమయిన శాసన సభ 44వ రాజ్యాంగసవరణల ధృవీకరణను ప్రధానంగా చర్చిస్తున్న కారణంగా ప్రశ్నోత్తరాలను, సావధాన తీర్మానాలను సభలో అనుమతించలేదు.

సభ్యులు పలువురు పలు అభ్యంతరాలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి కల్పించుకొని, దుర్భిక్ష పరిస్థితినిగూర్చి చర్చించడానికి ప్రత్యేకమైన ఒక సమావేశాన్ని పిలవడానికి సుముఖత ప్రకటించారు.

ఎప్పుడని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ చేములపల్లి శ్రీకృష్ణ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబును యివ్వకుండా దాటవేశారు.

సభలో ప్రశ్నోత్తరాలకు, సావధాన తీర్మానాలకు అవకాశం లేకుండా సమావేశ పరచడం నిబంధనలకు భిన్నమని శాసనసభలో మంత్రి శ్రీ సర్వారెడ్డి ప్రవేశ పెట్టిన తీర్మానంపై శ్రీ ఎ. శ్రీరాములు అభ్యంతరం తెలిపారు.

ప్రత్యేక సమావేశాలను ఏర్పరిచే అవకాశం నిబంధనావళిలో లేదని శ్రీ సి.వి.కె. రావు తెలియజేశారు.

కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ చేముల పల్లి శ్రీకృష్ణ రాష్ట్రంలో చాలా తీవ్రంగా ఏర్పడిన 'కరువు' తుపానుపరిస్థితులను సభ చర్చనీయాంశం కాకుండా ప్రశ్నత్వం ఎజెండా ప్రవేశ పెట్టడం సమంజసనీయం కాదని అన్నారు.

ప్రశ్నోత్తరాలకు, సావధాన తీర్మానాలకుఅవకాశంకల్పించాలనికోరారు. పభుత్వం పునరాలోచించాలని కోరారు.

ప్రభుత్వం ప్రతిపాదించిన సమస్యలను తప్ప మరేయితర సమస్యలను చర్చించకూడదనేది నిబంధనలకు విరుద్ధమని శ్రీ వంకా సత్యనారాయణ (కమ్యూనిస్టు) అభ్యంతరం తెల్పారు.

శ్రీ పందపాటి నాగిరెడ్డి, శ్రీమతిఈశ్వరీబాయిలు కూడా ఇల్లాంటి అభ్యంతరాలనే లేవనెత్తారు.

స్పీకరు శ్రీ దశరథరామిరెడ్డి సభ్యుల అభ్యంతరాలకు సమాధాన మిచ్చి త్రోసిపుచ్చారు.

శాసనమండలిలో

రాష్ట్రంలో ఇటీవల అనావృష్టి, తుపాను వల్ల అనేక ప్రాంతాల్లో ఏర్పడిన దుర్భర పరిస్థితులు, పేదప్రజల బాధలను గురించి, చేబట్టాల్సిన చర్యలను గురించి చర్చించడానికి అవకాశం ఇవ్వాలని నేడు శాసనమండలిలో కమ్యూనిస్టుపార్టీ తదితర ప్రతిపక్ష సభ్యులంతా డిమాండ్ చేశారు.

ప్రస్తుత సమావేశాలు ప్రభుత్వ కార్యక్రమం మినహా సభ్యుల ఏ ఇతర అంశాలు చర్చించరాదని, దానికి సంబంధించిన సభా నిబంధనలు, సూత్రాలు ప్రస్తుత సమావేశానికి వర్తించకుండా సస్పెండ్ చేయాలని సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాలలో కోరారు.

రెండు సభలోను తీర్మానాలు మూజువాణి ఓటుతో ఆమోదించడం జరిగింది.

శాసన మండలిలో శ్రీకృష్ణమూర్తి నాయుడు తీర్మానం ప్రవేశ పెట్టిన వెంటనే శ్రీ వి. వి. రాఘవాచారి లేచి రాజ్యాంగ సవరణలను ఆమోదించాల్సిన అవశ్యకతను తాము కాదనడం లేదని అయితే రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర అనావృష్టి పరిస్థితులు, తుపాను వల్ల ప్రజలకు ఏర్పడిన కష్టాలు, బాధలను సభలో చెప్పడానికి కూడా అవకాశం కల్పించాలని కోరారు.

రాజ్యాంగ సవరణలను ఆమోదించిన అనంతరమైనాసరే రాష్ట్రంలోని తీవ్రసమస్యలను గురించి చర్చించడానికి అవకాశమివ్వాలని శ్రీ రాఘవాచారి కోరారు.

కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ఈ సమావేశాన్నిప్రత్యేక సమావేశంగా పిలవడం ఎలాసాధ్యమని ప్రశ్నించారు. ఈ సమావేశ కార్యక్రమంలో ఒక్క రాజ్యాంగ సవరణలకే పరిమితంకాక ఏడు ఆర్డినెన్సుల స్థానే బిల్లులను కూడా చేర్చినందున ఇవి ప్రత్యేక సమావేశం కాబోదని ఆయన అన్నారు.

అందువల్ల రాష్ట్ర తీవ్ర సమస్యల చర్చకు అవకాశమివ్వాలని అన్నారు.

రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర సమస్యలను చర్చించకపోతే ప్రతిపక్షమో, ప్రభుత్వ పక్షమో అని కాక మొత్తం సభే తన బాధ్యతలు, విధులను నిర్వర్తించడంలో విఫలమైనట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కె. యస్. మహేంద్ర తీర్మానం పట్ల తమ నిరసనను తెలుపుతూ రెండు రోజుల సమావేశంలో అతి ముఖ్యమైన రాజ్యాంగ సవరణలను, ఏడు అతి ముఖ్యమైన బిల్లులను పరిశీలించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

రాజ్యాంగ సవరణలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని, అయితే యింకుకు ఇతర కార్యక్రమాలు రద్దుచేయాల్సిన అగత్యంలేదని అన్నారు.

అసలు శీతాకాల సమావేశం ఈ రోజుల్లో జరగాల్సి వుంది. ఈ సమావేశం జరుపుతున్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలను మళ్ళీ ఏప్రిల్ వరకు అంటే అరు నెలలపాటు వాయిదా వేయాలనడంలో ఔచిత్యాన్ని శ్రీ మహేంద్ర ప్రశ్నించారు.

సభా నాయకులు శ్రీ కృష్ణమూర్తి నాయుడు జోక్యం కల్పించుకొంటూ ఏప్రిల్ వరకు ఆగాల్సిన పనిలేదని యీ లోగానే సమావేశాన్ని అన్నీ చర్చించవచ్చన్నారు. అయితే అయన మళ్ళీ సమావేశం లేదేనీ గురించి స్పష్టంగా ఏమీ చెప్పలేదు. అనంతరం తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది.

భారత - బల్గేరియాల మధ్య పటిష్ట సంబంధాలు : జివ్‌కోవ్ ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబరు 16

ప్రధాని శ్రీమతి గాంధీతో తాను జరిపే "ఫలప్రదమైన చర్చలు" ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత పటిష్టం చేయగలవని బల్గేరియా అధ్యక్షులు జివ్‌కోవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇక్కడి విమానాశ్రయంలో అయన పత్రికలవారితో మాట్లాడుతూ, భారత్ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం కలిగివుందని, మానవ నాగరికతకు అది ఎంతగానో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు. వివిధ రంగాలలో భారత్‌సాధించిన ఘన విజయాలను బల్గేరియా హర్షిస్తున్నదన్నారు.

ఉభయ దేశాల మధ్య స్నేహసహకారం ప్రపంచ శాంతిని పటిష్టం చేయడంలో శ్రీమతి గాంధీ చేసిన కృషిపట్ల బల్గేరియాలో అత్యంత గౌరవ భావం ఉందని ఆయన తెలిపారు.

అంతకు ముందు, ఆయన బెల్‌గ్రేడ్ నుండి దిగుతుండగా గౌరవ సూచకంగా 21 ఫిరంగులు ప్రేల్చిన అనంతరం ఆయనను భారత నాయకులు పూలమాలతో ముంచెత్తారు. తర్వాత ఆయన సైనిక గౌరవందనం స్వీకరించారు.

ఆయనకు స్వాగతం పలికిన వారిలో సీనియర్ సైనిక, పౌర అధికారులు, పార్లమెంటు సభ్యులు, పెద్ద సంఖ్యలో దౌత్య వ్యవహర్తలు వున్నారు.

జివ్‌కోవ్ వెంట వచ్చిన 37 మంది సభ్యులతో బల్గేరియా విదేశాంగ మంత్రి పెట్లా డెనోవ్, మిషన్ బిల్డింగ్, మెటలర్జీ మంత్రి నికోలా కాల్చేవ్, విదేశ వాణిజ్యమంత్రి ఇవాన్‌నెదెవ్, ఇతర ఉన్నత శ్రేణి బల్గేరియా అధికారులు వున్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీ ఆయన గౌరవార్థం దేవు విందు చేస్తారు.

ఆయన యిక్కడవున్న సమయంలో ఆర్థిక, సాంకేతిక సహకారానికి చెందిన కొన్ని ఒప్పందాలపై సంతకాలు చేస్తారు ఆయన బెంగుళూరులోని పారిశ్రామికసంస్థలను కూడా సందర్శిస్తారు.

భాభా అణు పరిశోధన కేంద్రం సందర్శించడానికి ఆయన ఈనెల 20 న బొంబాయి వెళతారు.

బల్గేరియా పత్రికల ఆసక్తి

సోఫియా, నవంబర్ 16

భారత్‌తో తమ దేశం ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను పెంపు చేసుకోవడంపట్ల బల్గేరియా పత్రికలు, నాయకులు విశేష ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు.

రు. 20వేల గోధుమ స్వాధీనం

బెంగుళూరు, నవంబరు 15

తమిళనాడుకుచు. 20 వేలవిలువచేసేగోధుమను దొంగ రవాణాచేస్తున్న లారీనిఅహారశాఖ అధికారులు నేడు యిక్కడ స్వాధీనం చేసుకున్నారు.

లారీ డ్రైవర్‌ను, క్లీనరును అరెస్టుచేశారని అధికారి ప్రకటనలో తెలుపబడింది.

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజస్థాన్ అసెంబ్లీ ఆమోదం

జైపూర్, నవంబర్ 16

రాజస్థాన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 44వ రాజ్యాంగ సవరణ బిల్లును ధృవీకరించే అధికార తీర్మానాన్ని మూజువాణి ఓటులో నేడు రెండు సభలు ఆమోదించాయి.

అధిక సేవకు — అత్యుత్తమ సేవకు

ఆంధ్రా బ్యాంకు

నేడే

ఈ క్రింది బ్రాంచీలను ప్రారంభిస్తున్నదని తెలపడానికి సంతోషిస్తున్నాము.

468 వ బ్రాంచి చిట్యాల్ (వరంగల్ జిల్లా)

ప్రారంభకులు : శ్రీ ఎస్. రే ఐ. ఎ. ఎస్. (వరంగల్ జిల్లా కలెక్టర్).

అధ్యక్షులు : శ్రీ ఎ. రాజిరెడ్డి ఐ. ఎ. ఎస్. (వరంగల్‌జిల్లా రెవిన్యూ ఆఫీసరు.)

ప్రకాశం జిల్లాలోని ఈ క్రింది గ్రామాలకు విస్తరింపచేస్తూ

ఒంగోలు క్లస్టర్ బ్రాంచి

1. వెంగుమక్కపాలెం
2. కొణిజేడు
3. ఎర్రజెర్ల
4. కరవది
5. నాగులుప్పలపాడు
6. చదలవాడ
7. మంగమూరు

మా అమూల్యమైన అదరణ కోరుతూ

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు & సెంట్రల్ ఆఫీసు : హైదరాబాదు - 500 001

ఎస్. నాగరాజన్ జనరల్ మేనేజరు

ఓ. స్వామిరావరెడ్డి చైర్మన్

విశాలాంధ్ర

1976 నవంబరు 17 బుధవారం

సహాయక చర్యలు

రాష్ట్రంలో యీ ఏడాది విపత్కర పరిస్థితి ఏర్పడింది. అనావృష్టి, అతివృష్టి రెండూ రాష్ట్ర ప్రజల్ని ముఖ్యంగా రెతాంగాన్ని వేధించుకు తింటున్నాయి. అతివృష్టి మూలంగా ఒక్క కృష్ణా, గుంటూరు జిల్లాలలోనే దాదాపు 10 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. చెరకు, అరటి, మామిడి తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గోదావరి డెల్టాలో గోదావరి ఆనకట్టకు గండిపడిన ఫలితంగా కొంత నష్టం జరిగింది.

అలాగే తెలంగాణా ప్రాంతం, రాయలసీమ జిల్లాలు పూర్తి అనావృష్టికి గురయ్యాయి. వేరుశనగలాంటి వాణిజ్య పంటలతో సహా మెట్టపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మంచినీటికి కటకటగావుంది. పశుగ్రాసం పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంది. అయితే కోస్తాప్రాంతంలో మెట్టపంటల పరిస్థితి కొన్నిచోట ఆశాజనకంగా వున్నప్పటికీ యిటీవలి తుపాను వల్ల దిగుబడిలగ్గే ప్రమాదం లేకపోలేదు.

అతివృష్టి వల్ల, అనావృష్టి వల్ల యీ యేడాది ధాన్యం ఉత్పత్తి లక్ష్యం తల్లక్రిందులుగా నున్నది. గత సంవత్సరం 90 లక్షల టన్నుల ధాన్యం పండింది. ఈ సంవత్సరం కోటి టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెటుకోవడం జరిగింది. అయితే ప్రస్తుతం ఏర్పడిన ప్రకృతి వైపరీత్యాలవల్ల అటు ఖరీఫ్ పంట, యిటు రాబిపంట రెండూ దెబ్బతింటున్నాయి.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు ప్రారంభించి అమలుజరుపుతూ వున్నది. అన్ని జిల్లాలలోనూ సహాయక చర్యల నిమిత్తం 2 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ నెంగళిరావుచెప్పారు. గాజులదిన్నె మధ్యతరహా నీటి పారుదల కోసం 60 లక్షల రూపాయలు కేటాయించామనీ, అసంపూర్తిగా వున్న మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు.

అనావృష్టి, అతివృష్టి సంభవించిన ప్రాంతాల్లో తక్షణమే సహాయక కార్యక్రమాలు శీఘ్రగతిన ప్రారంభించడంతో పాటు, భూమిశిస్తు రెమిషన్, అన్నిరకాల రుణాల వసూలు నాయిదా, వచ్చే పంటలకు ఉదారంగా రుణాల మంజూరు, ఆహారధాన్యాల పశుగ్రాసం సరఫరా వంటి తక్షణ చర్యలు తీసుకొని రాష్ట్ర రైతాంగాన్ని, ప్రజల్ని ఆదుకోవడం నేడు ప్రభుత్వం ముందున్న ప్రధాన బాధ్యత.

రాష్ట్రంలో పరిస్థితి తీవ్రతరమైన్నా రాష్ట్ర ప్రభుత్వంతో బాటు కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణ సహాయక చర్యలు ప్రారంభించడానికి తగు ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం వున్నది. తుపాను, కరువు పరిస్థితులపై చర్చలు చేసిన రాష్ట్ర మంత్రివర్గం ఒక పరిశీలక బృందాన్ని పంపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది కూడా. అందువల్ల కేంద్ర సహాయం తక్షణమే అందితే రాష్ట్ర ప్రజలకు కొంత వూరట కలుగుతుంది.

గిరిజన సహకార వ్యవసాయ క్షేత్రం: గంగవరంలో

పెద్దాపురం, నవంబరు 14

అక్టోబరులో సమితి గంగవరం గ్రామంలో గిరిజన సహకార వ్యవసాయ క్షేత్రానికి ఈ నెల 4 న మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు. కాకిన సభ్యులు కుమారి టి. రత్నమాలు స్వాగతం చెప్పారు

మంత్రి అడ్డతీగల, గంగవరం వై. రాజవొమ్మంగిలలో పనిసమ్మేళనం జరిగింది.

గంగవరంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ క్షేత్రానికి 80 ఎకరాల భూమి వుంటే ఇందులో 16 మంది గిరిజనుల సభ్యులుగా చేరారు. ఈ క్షేత్రానికి జిల్లా కలెక్టరు శ్రీ యు. వి. రామకేంద్రరావు గిరిజనాభివృద్ధి సంస్థ నుండి రు. 42500 మంజూరు చేశారు. 12 మందికి పాలకు, సరుకులు, 8 జతల ఎద్దు లిచ్చారు. మరొక 20 మందికి ఎద్దు జతలు సమకూర్చవలసివుంది.

ఇరవై నూరు గుడిసె ఆశ్రమ పాఠశాల బోర్డు బాలబాలికలకు మంత్రి పలకలు పంచి పెట్టారు.

అడ్డతీగలలో

అడ్డతీగలలో మంత్రి శ్రీ సుబ్బారావు లైబ్రరీ భవనానికి శంకుస్థాపన చేశారు. దీనికి లైబ్రరీ కాంపౌండు రు. 15 వేలు, జిల్లా కలెక్టరు లైబ్రరీపండుకింద రు. 15 వేలు మంజూరుచేశారు.

సభావేశంలో ప్రొడక్షన్ అసిస్టెంటు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, జిల్లాపరిషత్ కార్యదర్శి పాల్గొన్నారు.

సమితి ఆఫీసులో జరిగిన సమావేశానికి కుమారి టి. రత్నాబాయి అధ్యక్షత వహించారు. పెద్దాపురం డివిజనల్ కలెక్టరు శ్రీ యం. వి. రామమూర్తి 20 అంశాల కార్యక్రమం అమలు జరిగే సమర్థనం చేశారు.

ఖమ్మం జిల్లా వార్తలు

కటింగ్ యూనిట్

ఖమ్మం, నవంబరు 16

రెండు మూడు జిల్లాలకు ఉపయోగపడే విధంగా ఖమ్మంలో రెడీమేడ్ దుస్తులకు ఒక కటింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర అవతరణోత్సవాల సందర్భంగా సహకార దినోత్సవానికి ప్రారంభోత్సవం గావిస్తూ చేనేత పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఈ నెల 9 న ప్రకటించారు.

ఖమ్మం జిల్లాలోని మూలపడిన ఐదు కోఆపరేటివ్ వీవర్స్ సొసైటీలకు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామన్నారు. జిల్లాలోని వ్యవసాయాభివృద్ధి బ్యాంకు, సహకార కేంద్ర బ్యాంకు చేసిన గణనీయమైన కృషిని మంత్రి మెచ్చుకున్నారు.

జిల్లాలోని అధికారులు, అధికారేతరుల మధ్య గల సహకారం తనను ముగ్ధుణ్ణి చేసిందనీ జిల్లాలో తన మూడు రోజుల పర్యటనను సమీక్షిస్తూ మంత్రితెలిపారు. రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు మాటలు కాకుండా చేతల్లో చూపిస్తున్నారని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ మాట్లాడుతూ, వచ్చే ఖరీఫ్‌లో వివిధ సహకార అప్పుల క్రింద రు. 15 కోట్లు మంజూరు చేయబడతా యన్నారు. గ్రామీణ బ్యాంకు డైరెక్టరు శ్రీ కె. కొండలరావు జిల్లాలోని సహకారోద్యమానికి సంబంధించిన సావనీరును విడుదలచేసి ప్రసంగించారు.

సభలో శ్రీయుతులు వై. రంగారెడ్డి, (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) కె. శాంతయ్య శ్రీమతి డి.వెంకట్రామమ్మ (ఎం.ఎల్.ఎ.లు) యస్. లక్ష్మీనరసయ్య (వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు అధ్యక్షులు) హీరాలాల్ మోరియాలు ప్రసంగించారు.

తొలుత జిల్లా సహకార బ్యాంకుపర్సన్ ఇన్‌చార్జి శ్రీ యు. సత్యం సహకార జెండాను ఎగురవేసి స్వాగతం చెప్పారు.

జిల్లా సహకారాధికారి శ్రీ అహ్మద్ అలీ జిల్లాలోని సహకార సంస్థల పనితీరును సంక్షిప్తంగా వివరించారు. డివిజనల్ కోఆపరేటివ్ అధికారి శ్రీ అయ్యచేరల వెంకటేశ్వరరావు కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

పాల్వంచలో గిరిజన సంక్షేమ ఉత్సవాలు

ఖమ్మంజిల్లాలోని గిరిజనుల ప్రయోజనార్థం ఇంటిగ్రేటెడ్ ట్రయిబల్ డెవలప్‌మెంటు ఏజెన్సీ చేపట్టిన పలు పథకాలను జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ఈనెల 8 న గిరిజన సంక్షేమదినం పాటింపు ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తూ తెలియజేశారు. పలు పథకాల క్రింది ఈ సంస్థ ఈ సంవత్సరంలో రు.1.76 కోట్లు ఖర్చు చేయబడుతున్నదన్నారు.

ప్రముఖంగా ఈ సంస్థకు ఈ సంవత్సరానికి రు. 1.14 కోట్లు కేటాయించిందని గిరిజన సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ బక్షిరెడ్డి అహ్మద్ అన్నారు.

గిరిజనులపలు తమ పిల్లలకు చదువు చెప్పించాలని, జనాభా నియంత్రణ పాటించాలని, ఖచ్చిత పరిశ్రమలను చేపట్టాలని మంత్రి శ్రీ కేశవులు విజ్ఞప్తి చేశారు.

గిరిజన సంక్షేమ సంస్థ రు. 55 వేల ఖర్చు చేసిన 30 వాడి వసతులను మంత్రి పంచారు. 9 గ్రామాలకు చెందిన 104 మంది గిరిజనులు 408 ఎకరాల భూమికి పట్టాలిచ్చారు.

శ్రీయుతులు వై. రంగారెడ్డి (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు) కె. శాంతయ్య (శాసనసభ్యులు) (సి. దాసం) ప్రాజెక్టు ఆఫీసరు) లింగయ్య (రాష్ట్ర గిరిజన సంక్షేమ సంస్థ అధ్యక్షులు) వి. శ్రీరామమూర్తి (రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్) ఈ సందర్భంగా ప్రసంగించారు.

గిరిజనులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంలో సభ ముగిసింది.

గిరిజన సంక్షేమ అధికారి శ్రీ డి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

తల్లాడలో

తల్లాడలో మంత్రి శ్రీ కె. వి. కేశవులు రు. 44 వేల ఖర్చుతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి ఈనెల 8న ప్రారంభోత్సవం చేశారు. స్వయం ఉపాధికల్పనా పథకం క్రింద ఏర్పాటు చేయబడిన రోటరీ ఆయిల్ మిల్లునుకూడా ఆయన ప్రారంభించారు. కల్లూరు పంచాయతీ సమితిలోని చెన్నూరులో రు.21వేల ఖర్చుతో నిర్మించిన పశువుల ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేశారు. కల్లూరులో రు. 40 వేలతో నిర్మించిన షెడ్యూల్డు కులాల బాలుర హాస్టలును ప్రారంభోత్సవం చేశారు.

కల్లూరులో హరిజన దినోత్సవం పాటింపు సందర్భంగా ప్రముఖ హరిజన స్వాతంత్ర్యయోధుడు శ్రీ కమ్మంపాటి పుల్లయ్యను మంత్రి సత్కరించారు. సత్తుపల్లి కోఆపరేటివ్ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు, వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు మంజూరు చేసిన రు. 3 లక్షలను సరిత వర్గానికి చెందిన 104 మంది చిన్న రైతులు, రైతు కుటుంబాలకు మంత్రి పంచారు.

సత్తుపల్లి తాలూకాకు చెందిన ఐదు గ్రామాలవారికి 228 యిళ్ల స్థలాల పట్టాలు, 150 ఎకరాలకు చెందిన 180 భూమి పట్టాలను మంత్రి పంచారు.

తరువాత జరిగిన సభలో మంత్రి ప్రసంగిస్తూ పర్ణశాల పనులను పరిశ్రమను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

సభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు: సభలో యింకా శ్రీయుతులు వై. రంగారెడ్డి, కె. శాంతయ్యలు ప్రసంగించారు.

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ కృష్ణస్వామి సభికులను ఆహ్వానించారు. శ్రీ బి. వి. ఎస్. నరసింహారావు (బి.డి.ఓ.) కృతజ్ఞతాభివందనములు సమర్పించారు.

20 అంశాల కార్యక్రమం సదస్సు

ఖమ్మంలో ఈ నెల 8న 20 అంశాల కార్యక్రమం సదస్సు జరిగింది. జిల్లా పరిషత్ హాలులో ఈ సదస్సును చేనేతపరిశ్రమ మంత్రి శ్రీ కె. వి. కేశవులు వారంచారు.

ఈ సదస్సును జిల్లా సమాచార శాఖ ఏర్పాటు చేసింది. ఎకరానికి రు. 25 వేలు పెట్టుబడిపెట్టి ఆరు నుండి పది వేల రూపాయల వరకు నికరలాభం అర్జించగల పట్టు పురుగుల పెంపకాన్ని చేపట్టాలని మంత్రి రైతులకు ఉద్బోధించారు.

20 అంశాల పథకం క్రింద జిల్లా సాధించిన విజయాలను సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె ప్రసాద్ వివరించారు.

సభలో శ్రీయుతులు కె. శాంతయ్య (ఎం.ఎల్.ఏ), గెల్లా కేశవరావు (మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు) సి. హెచ్. కాశయ్య (ఎం. ఎల్. ఏ , కె. వి. కామేశ్వర్రావు (లెక్చరర్), బి. రాఘవేంద్రమూర్తి (లెక్చరర్)లు ప్రసంగించారు.

ఖమ్మం తాలూకాకు చెందిన 263 మందికి మంత్రి పట్టాలిచ్చారు. భూమి 182 ఎకరాలు వుంటుంది. జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఎ. ఎస్. సుబ్రమణ్యం కృతజ్ఞతాభివందనములు తెలియచేశారు.

తొలుత మంత్రి గ్రామీణకార్మిక శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు.సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటిగ్రేటెడ్ ట్రయిబల్ డెవలప్‌మెంటు ఏజెన్సీ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మంత్రి 28మంది పెయింటింగు పనిలో పదార్థులకు రు. 5000 ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్పులు అందచేశారు. హాస్టలులోని విద్యార్థులకు 474 జతల బట్టలిచ్చారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టరు అధ్యక్షతవహించారు. శ్రీకాంతయ్య శ్రీ టి. దానంలు ప్రసంగించారు.

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ డి. కృష్ణమూర్తి కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

జీళ్ళచెర్వు గ్రామానికి రక్షిత నీటి సరఫరా

తిరుమలాయపాలెం పంచాయతీ సమితిలోని జీళ్ళచెర్వు గ్రామ రక్షిత నీటిసరఫరా పథకానికి మంత్రి శ్రీ కె.వి. కేశవులు ఈ నెల 8 న ప్రారంభోత్సవం చేశారు. ఇది 2.63 లక్షల ఖర్చుతో నిర్మించబడింది.

వేలకొండపల్లిలో రు. 20 వేలతో నిర్మించిన ఐదు వందలమంది సభలు జరుపుకునే సమావేశ మందిరానికి మంత్రి శ్రీ కె.వి. కేశవులు ఈ నెల 8 న ప్రారంభోత్సవం చేశారు. ఇది వేలకొండపల్లిలోని డిగ్రీ కాలేజీ అఫ్ హైదరాబాదులో చదువుకుంటూచేసిన అప్పులను 150 దళితవర్గ కుటుంబాలకు మంత్రి పంచారు. ఖమ్మం తాలూకాలోని ఐదు గ్రామాలకు చెందిన 210 మందికి 107 ఎకరాల భూమి పట్టాలు యిచ్చారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ సలహాబోర్డు మంజూరు చేసిన రు. 43,800 లో కొన్న 30 పాడిపశువులను కస్తూరిబా మహిళా మండలికి మంత్రి యిచ్చారు.

తరువాత మంత్రి ఖమ్మం పంచాయితీ సమితిలోని వెంకటాపురం గ్రామంలో రు 10 వేలతో నిర్మించిన కాంతు మహిళామండలి భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

వేలకొండపల్లిలో కార్యక్రమాల అనంతరం బహిరంగసభ జరిగింది. సభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు. సభలో మంత్రి శ్రీ కేశవులు శ్రీ వై. రంగారెడ్డి, శ్రీ కె. శాంతయ్య,శ్రీఎస్.లక్ష్మీనరసయ్య,(ఖమ్మం జిల్లా వ్యవసాయ అభివృద్ధిబ్యాంక్ చైర్మన్, ప్రసంగించారు.సర్పంచ్ శ్రీ పెండ్యాల సత్యనారాయణ అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ రామచంద్రమూర్తి (బి.డి.ఓ.) కృతజ్ఞతాభివందనములు తెలియచేశారు.

రాజమండ్రిలో జూదరుల అరెస్టు

రాజమండ్రి, నవంబరు 14

స్థానిక రేసర్లపేట పై డి.ఎస్.పి. శ్రీ కె. సహదేవ్. వెంకటరెడ్డి,రెండవ టౌను పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బసవరాజు సహకారంలో దాడిచేసి పేకాడుతున్న 10 మందిని అరెస్టు చేసి, రు. 900 లకుపైగా నగదును జూదపు సామాగ్రిని పశపరచుకున్నారు.

కెమిస్ట్సు, డ్రగ్గిస్టు సర్వసభ్య సమావేశం

కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్సు జనరల్‌వాడీ సమావేశం ఈనెల 7 న హోటల్ అప్సరలో శ్రీ ఎ. రామారావు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ పి. గవర్రాజు, కోశాధికారి శ్రీ టి. రాజుపాల్ నివేదికలను సమర్పించారు.

అవార్డు పొందిన శ్రీ సుందరపల్లి వెంకట సుబ్బారావును ఈ సందర్భంగా సన్మానించారు. ఈ క్రింది సూచన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీ టి. రాజపాల్, ఉపాధ్యక్షులుగా ఎం. వి. సుబ్బారావు, ఎ. రామారావు, కార్యదర్శిగా పి. గవర్రాజు, సహాయ కార్యదర్శులుగా ఎం. వెంకట్రావు టి. రామమూర్తి, కోశాధికారి బలభద్ర సూర్యనారాయణమూర్తి మరి కొంతమంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

గౌతమీ గ్రంథాలయ స్వాధీనానికై విజ్ఞప్తి

రాష్ట్రంలోని ప్రాచీన గ్రంథాలయాలలో ఒకటైన గౌతమి గ్రంథాలయాన్ని ప్రభుత్వం వెంటనే స్వీకరించి ప్రాంతీయగ్రంథాలయంగా రూపొందించాలన్న గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్ణయం ప్రకారం గ్రంథాలయాన్ని ప్రభుత్వం వెంటనే స్వీకరించి గ్రంథాలయ పరిరక్షణకు పూనుకోవాలనికోరుతూ ఈనెల 4 న జేడీస్ వీరేశలింగం టౌను హాలులో శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన సమావేశమైన పుర ప్రముఖుల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చల్లా లక్ష్మీరావు గ్రంథాలయాన్ని ప్రభుత్వం తీసుకొనేలాచేసి కృషిలో అన్ని విధాల కృషి చేస్తామన్నారు.

ఈ విషయంలో తగిన కృషి చేయడానికి గాను అధ్యక్షులుగా శ్రీ చల్లా లక్ష్మీరావు, కార్యదర్శులుగా శ్రీ బి. వి. రాజు, శ్రీ ఎం. చిరంజీవి, సభ్యులుగా శ్రీ పోతుల వీరభద్రరావు, బాలరాజు మహర్షి, ఎ. పి. వై. రెడ్డి రాయపూడి రామకృష్ణ, మేడూరి సత్యన్నారాయణ, పోతు కూనిసూర్యనారాయణ ప్రభృతులతో ఒక కమిటీని ఎన్నుకోవడం జరిగింది. (వి. వి.)

కొప్పుల గ్రామంలో సర్పంచ్ దౌర్జన్య కాండ

వరంగల్, నవంబర్ 16

వరంగల్లు జిల్లా పరకాల సమితిలోని కొప్పుల గ్రామంలో ఈ నెల 5వ తేదీన సాయంకాలం 7 గంటలకు శ్రీ కొంగటి అనంతరెడ్డి అనుచరులు కలసి శ్రీ కొంగటి వెంకటరెడ్డిపై దాడి జరపగా ఆయన తీవ్రంగా గాయపడ్డారు.

ముప్పటిరోజు గాయపడినవ్యక్తి పోలీసు స్టేషనుకు వెళ్ళిన విషయం తెలుసుకొని జన (సర్పంచు) చెందిన శ్రీ గొలి వరాలు సర్పంచ్ అయిన అనుచరులు మరో 2 గురు మంది శ్రీ కొంగటి వెంకటరెడ్డి ఇంటి తలుపులు బద్దలుకొట్టి రు. 4 వేలు బంగారు నగలు దోపిడీ చేశారు. శ్రీలు అర్థరాత్రి వారిని విపరీతంగా హింసించారు. ఈ సందర్భంగా 10 మందికి గాయాలు తగిలాయి. ఒకరికి కాలు విరిగింది. వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదంగా ఉన్నందున వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

ఈ కేసును సి. ఐ. శ్రీ ఎం. ఎ. షరీఫ్, ఎస్. ఐ. శ్రీ సూర్యప్రకాశరావులు దర్యాప్తు చేస్తున్నారు. (వి. వి.)

ఉప్పుల గ్రామంలో 80 మందికి కంటి అద్దాల పంపిణీ

హైదరాబాదు, నవంబర్ 16

ఇక్కడికి సమీపంలో గల ఉప్పుల గ్రామంలో సుమారు 80 మంది పేదలకు కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. హైదరాబాదు తూర్పు లయన్సు క్లబ్ ఆంధ్ర ప్రదేశ్ హోమియోపతిక్ మెడికల్ కౌన్సిల్ సంయుక్తంగా ఈ అద్దాలను పంపిణీ చేశాయి.

అక్టోబర్ 31 వ తేదీన ఈ గ్రామంలో ఉచిత కంటి చికిత్సా శిబిరం నెలకొల్పడానికి అనుగుణంగా ఈ అద్దాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా 20 కేసులను ఆపరేషనుకు సిఫారసు చేశారు.

యువతి అపహరణ; ఆరుగురు అరెస్టు

జార్జిపూర్, నవంబరు 14

మిర్జాపూర్ జిల్లా పాలసుమతికి సంబంధించిన రమణాబాదీలోని ఒక విధవ శ్రీ బాబుర్ని యిటీవల కొందరు దుండగులు అపహరించినట్లు తెలుస్తోంది. పోలీసు స్టేషన్లో ఆ యువతిని ప్రాణంపైన బెదిరించి బలాత్కరించి మానభంగం చేసినట్లు పేర్కొంది. అలాగే దీనిపై పోలీసులు ఎటువంటి తర్జ రీసుకోనందున తహసీల్దార్ సబ్‌డివిజనల్ మజిస్ట్రేటుకు ఫిర్యాదు చేసింది. మేజిస్ట్రేటు కలుగజేసుకున్న తర్వాత పోలీసులు అసలు విషయాలను పట్టుకోవలసిన్నట్లు తెలుస్తుంది. (వి. వి.)

సామాజికమార్పులకుదోహదంచేసే విధానాన్ని ప్రతివ్యక్తి యోచించాలి

తిరుపతి సదస్సులో ప్రొఫెసర్ సరస్వతి చెన్నకేశవన్ పిల్లుడు

తిరుపతి, నవంబరు 14

సామాజిక మార్పులకు దోహదంచేసే విధానం లేక సిద్ధాంతం మంచిదో ప్రతి వ్యక్తి విచక్షణలో యోచించి ఎంచుకోవాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అడిటోరియంలో "సోషలిజం-ప్రజాస్వామ్యం 20 అంశాల ఆర్థిక కార్యక్రమం" అన్న అంశంపై జరిగిన సదస్సులో విశ్వవిద్యాలయ ఫిలాసఫీ ప్రొఫెసర్ శ్రీమతి సరస్వతీ చెన్నకేశవన్ ప్రారంభోపన్యాసంలో తెలిపారు. ఈ సదస్సును రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ తిరుపతి విభాగం నిర్వహించింది.

ఆమె తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమంవల్ల అనేక రంగాల్లో పురోగతి జరుగుతుందన్నారు. శ్రీ గోపేందిరాజు ఆర్థిక రాజకీయ లెక్చరర్ డాక్టర్ వై. రామస్వామినాయుడు ప్రసంగిస్తూ ప్రజాప్రతినిధులకు శక్తులను మట్టు పెట్టడంగాను, దేశ సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడేదిగాను, ఆర్థిక కార్యక్రమం వుందని చెప్పారు. భారతదేశంలో శాస్త్రీయ సోషలిజాన్ని అనుసరించాలని విశ్వవిద్యాలయ డ్యూగ్రేస్ విభాగం ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి అన్నారు.

దేశంలో వివిధ రూపాల్లో వున్న విచ్ఛిన్న తరశక్తులను విద్యార్థులు కలిపివేయటానికి మితవాద, మతవాద అరాచక శక్తుల మూలంగా దేశ ప్రగతి దెబ్బతింటుందని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. శ్రీనివాసులనాయుడు వివరించారు.

గనులు, మిల్లులు,తదితరఉత్పత్తిసాధనాలు వ్యక్తుల పరంగా లేకుండా సమాజ పరమైనవుండే దేశంలో సోషలిజం సిద్ధిస్తుందని, అటువంటి వ్యవస్థ కొరకు విద్యార్థి ఫెడరేషన్ కృషి చేస్తుందని ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. నారాయణ అన్నారు.

సమాజానికి డాగ్రఫీ రిసర్చి స్కాలర్ శ్రీ వి. కృష్ణమనాయుడు అధ్యక్షత వహించారు.

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ దివాకర్ వందన సమర్పణ చేశారు.

వరకట్న వ్యతిరేక దినోత్సవం

మంత్రి శ్రీ రంగారెడ్డి ఉద్బోధ

నిర్మల్, నవంబరు 12

వరకట్న వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించవలసిందిగా ఆర్థిక, సమాచారశాఖ మంత్రి శ్రీ పిరతలరంగారెడ్డి యువకులకు ఉద్బోధించారు.

కుటుంబ నియంత్రణ ఉద్యమంతోపాటు మొక్కలునాటే కార్యక్రమాన్నుకూడా చేపట్ట వలసిందిగా ఆయన కోరారు.

మన్ను యువతి యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ఆయన మాట్లాడారు.

విశాఖలో ఎ. ఐ. టి. యు. సి. సంస్థాపక దినోత్సవం

విశాఖపట్టణం, నవంబరు 14

జమ్మెడిపాలెం మహాసభ విలుపుమేరకు విశాఖపట్టణంలో ఎ. ఐ. టి. యు. సి. సంస్థాపన దినోత్సవాలు జరిగాయి.

యిక్కడి పోర్టు ఆవరణలో శ్రీ ఈటి గంగయ్యదొర ఎ. ఐ. టి. యు. సి. పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హార్బర్ లంచ్ హోమ్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం జరిగిన సభలో శ్రీ వి. వి. రామారావు, శ్రీ పి. వి. రమణ తదితరులు మాట్లాడారు.

జిల్లా ట్రేడ్‌యూనియన్ కార్యాలయంలో జరిగిన సభకు హోటల్, సుంకా, మున్సిపల్ కార్మికులు, సినిమా, మెడికల్ ఉద్యోగులు హాజరయ్యారు.

నగర హోటల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ కె. వేణుగోపాల్ పతాకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా కార్మిక నాయకులు శ్రీ డి. మృత్యుంజయరావు తదితరులు మాట్లాడారు.

ఆర్. టి. సి. డిపో ఆవరణలో

ఆర్. టి. సి. డిపో ఆవరణలో విశాఖ డివిజన్ కార్యదర్శి శ్రీ నిహెచ్. వెంకటేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో విశాఖ డివిజన్ నాయకులు రీయూనియన్ కె. వి. రాఘవులు కె. వెంకట్రాజు, వి. అప్పారావు తదితరులు మాట్లాడారు.

చిట్టివలసలో

చిట్టివలసలో లేబర్ యూనియన్ అధ్వర్యాన ఎ. ఐ టి యు. సి. సంస్థాపన దినోత్సవం జరిగింది. ఆఫీసు ఆవరణ అంతా అరుణ తోరణాలతో అలంకరించారు. సంఘ ప్రధాన కార్యదర్శి పతాకాన్ని ఆవిష్కరించారు. సాయంత్రం జరిగిన బహిరంగ సభకు 4 వేల మంది కార్మికులు హాజరయ్యారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గిడుతూరి నరసింహులు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా జిల్లా ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి పాల్గొన్నారు.

మార్కాపురంలో

మార్కాపురంలో ఎ. ఐ. టి. యు. సి. సంస్థాపన దినోత్సవాలు జరిగాయి.

అజంజాహి మిల్స్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు

వరంగల్, నవంబర్ 12

ఈ నెల 4 వ యక్కడి లేబర్ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యాన జరిగిన అజంజాహి మిల్స్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ వి. సుందరరాజువాయుడు, ఉపాధ్యక్షులుగా శ్రీ మార్తనేశర్, శ్రీ వి. ఏలియా, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. నర్సింహ రామయ్య, కార్యదర్శులుగా శ్రీయుతులు యం. కాళిదాసు, మంజూ హుసేన్‌లు సుమారు 200 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. బండారి నాగభూషణరావు అధ్యక్ష పదవికు ఓడిందారు.

బుడాపెస్టు మహాసభ విశేషాలు

శ్రీయుతులు యం. వీరాస్వామి, పి. జగన్నాథరెడ్డి యిటీవల బుడాపెస్టులో జరిగిన ప్రపంచ అభివృద్ధి మహాసభలో పాల్గొని వచ్చిన, సందర్భంగా ఇన్సూన్, శాంతి సంఘాల ఆధ్వర్యాన ఈ నెల 2 న శాసన సభ్యులు శ్రీ ఉమారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయబడింది.

ఈసమావేశంలోవారు బుడాపెస్టు మహాసభ విశేషాలు, సోవియట్ పర్యటనానుభవాలను వివరించారు.

జిల్లా శాంతి స్నేహసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యం. కాటాదాసు వందన సమర్పణచేశారు.

కండక్టర్ ఆదర్శం

వదరి, నవంబరు 11

ఈ నెల 4 వ తేదీ రాత్రి నర్సాపురం నుండి రాజమండ్రివెళ్ళే బస్సులో(కొవ్వూరు డిపో) మార్టేరు నుండి వదరికి ప్రయాణం చేస్తున్న ఒక వ్యక్తి తుపాన్ మూలంగా అందోళనపడగా రు. 3 వేల విలువగల బ్యాగును బస్సులోనే వదిలి వెళ్ళిన అసంతరం బస్సు కండక్టరు శ్రీ డి. వెంకట్రావు దానిని భద్రంగా దాచి వుంచి ఆయనకు తిరిగి అప్పగించారు.

శంఖవరంలో రు. 2 లక్షల రుణాల పంపిణీ

శ్రీ బత్తిన సుబ్బారావుచే

కాకినాడ, నవంబర్ 12

పశ్చిమ గోదావరి జిల్లా శంఖవరం పంచాయతి సమితిలోని 10 గ్రామాలలోని 80 మంది చిన్న, మధ్య తరగతి రైతులకు రు. 2 లక్షల రుణాలను ఇటీవల సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన స

అక్రమపద్ధతుల్లో ధరలు పెంచితే తీవ్ర చర్యలు : వ్యాపార వర్గాలకు శ్రీ మీర్‌ఖాసిం హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 16

సరకులను దాచివేస్తూ కృత్రిమంగా గానీ లేదా బయట అవసరపడ్డ వస్తువుల ద్వారా గానీ ధరలు పెంచి వినియోగదారుని దోపుకోకూడదని వాణిజ్యవర్గాలకు కేంద్ర హోం సహాయ మంత్రి శ్రీ నయ్యర్‌మీర్ ఖాసిం నిన్న తిరిగి హెచ్చరికచేశారు.

వినియోగదారుని పలు విధాలుగా దోపుకునేందుకు యిప్పటికీ వాణిజ్యవర్గాలలోని కొందరు దళారీ ప్రయత్నంచేస్తున్నారు. ప్రభుత్వం అప్రమత్తంగా వుంది. పేరాస, సంఘ వ్యతిరేక అలవాట్ల అవశేషాలను తుడిచిపెట్టేందుకు మరోసారి అత్యంత కృత నిశ్చయంతో ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఆయన అన్నారు.

యువ పారిశ్రామిక వేత్తల రెండవ జాతీయ సదస్సులో ప్రసంగిస్తూ మంత్రిపై హెచ్చరిక చేశారు.

టెక్స్‌టైలు పరిశ్రమ జాతీయానికై విజ్ఞప్తి

అద్దంకి తాలూకా రైతుసంఘ సమావేశం చే

అద్దంకి, నవంబరు 14

టెక్స్‌టైల్ పరిశ్రమను జాతీయం చెయ్యాలని, వ్రత్తి పంట గిట్టుబాటు ధరకు కార్పొరేషన్ వారు కొనాలని, పంటలు నష్టపోయిన భూములను పరిశీలించి భూమిశిస్తు, నీటి తీరువాను రద్దు చెయ్యాలని, లెవీ ధాన్యం ధరకు పెంచాలని, ఇంకా అనేక తీర్మానాలను చేస్తూ, ఇటీవల అద్దంకిలో జరిగిన అద్దంకి తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ప్రకాశం జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నాదాని వెంకటస్వామి రైతు సమస్యలపై ప్రసంగించారు.

రెండు వేల రైతు సంఘ సభ్యత్వం చేర్పించాలని 50 రైతులోకం పత్రికలను చేర్పించాలని కూడా తీర్మానం చేశారు.

ఆర్.టి.సి. కండక్టర్లకు పునశ్చరణ తరగతులు

వినుకొండలో

వినుకొండ నవంబరు 15

గుంటూరు జిల్లా వినుకొండ ఆర్.టి.సి. డిపోలో ఈ నెల 2 న సా. 3 గం॥ లకు శ్రీ సీతారామయ్య (తహశీల్‌దారు) అధ్యక్షతన కండక్టర్ల పునశ్చరణ తరగతులు ప్రారంభ మయ్యాయి.

ప్రారంభోత్సవములో శ్రీ గంగినేని వెంకటేశ్వర్రావు (ప్రముఖ అభ్యుదయ రచయిత) వి. శివప్రసాద్ (తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) పై. శివయ్య (రైతు నాయకులు) యస్. నాగరాజు (జిల్లా మేనేజర్ ఒంగోలు) కె. చిన్నపరెడ్డి (వినుకొండడిపోహోనరరీ వైస్ ప్రెసిడెంట్) లు కండక్టర్ల ప్రదర్శన నక్రమముగా పుండాలని, బస్సులను శుభ్రముగా పుంచాలని కార్మికులు జాతీయ జీవనంలో భాగస్వాములు గనుక, జాతీయ సంపదను సృష్టించుటకు క్రమశిక్షణతో దేశసేవ చేయాలని చెప్పారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో అంతర్జాతీయ వ్యవసాయ బృందం పర్యటన

ఏలూరు నవంబరు 15

డా॥ హెన్రిచ్ నాయకత్వాన అంతర్జాతీయ వ్యవసాయ బృందం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించిన సందర్భంగా పెనుమంట్ర మండలాన్ని అలమూరు గ్రామాన్ని సందర్శించారు.

శ్రీయుతులు పి. సీతారామరాజు, ఇంగరాజు పొలాలలో చేపట్టిన యాజమాన్య పద్ధతుల్ని ముఖ్యంగా దోసిబాటు నివారణకు తీసుకొన్న చర్యల్ని గూర్చి బి. డి. వో. శ్రీ సుబ్బిరెడ్డి, సహాయ వ్యవసాయాధికారి శ్రీ వేమూరి జనార్దనరావు సభ్యులకు వివరించారు.

తొలుత గ్రామ సర్పంచ్ శ్రీ పి. వి. సత్యనారాయణరాజు బృందానికి స్వాగతమిచ్చారు.

పెనుమంట్ర మండల సమితిలో కుటుంబ నియంత్రణ

తణుకు, నవంబరు 15

తణుకు తాలూకా పెనుమంట్ర మండలిలో బి. డి. వో. శ్రీ పి. సుబ్బిరెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని విస్తృతం గావించి, అక్టోబరు నెలలో 234 ఆపరేషన్లు చేయించారు. ఈ సంవత్సరం ఏప్రిల్‌నుండి ఇంతవరకు 1136 ఆపరేషన్లు చేయించినట్లు శ్రీ సుబ్బిరెడ్డి తెపారు.

మంచిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టరు కె. క్లెండిన, డాక్టరు కె. కృపాదానం శస్త్ర చికిత్సలను చేశారు.

విప్పలమడకలో

మదిర, నవంబరు 15

ఈ నెల 5 న మదిర పంచాయతీ సమితిలోని విప్పలమడక గ్రామంలో కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 112 పెళ్ళి వారికి ఆపరేషన్లు నిర్వహించారు.

సమితి, రెవిన్యూ, వైద్య సిబ్బంది, యువజన కాంగ్రెస్ కార్యకర్తల సహకారంతో బి. డి. వో మహమ్మద్ హబిబుద్దీన్ మార్గదర్శకత్వం క్రింద వైద్యులు చెందిన ఇద్దరు డాక్టర్లు ఈ శిబిరంలో పని చేశారు.



ఒంగోలు పట్టణంలో సాహిత్య విక్రయం

ఒంగోలులో ఉత్సాహ పూరితంగా సాగిస్తున్న సాహిత్య వారోత్సవం

ఒంగోలు, నవంబరు 16

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి పిలుపు మేరకు ఒంగోలు పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన యీ నెల 11 తేదీ నుండి సాహిత్య వారోత్సవం ప్రారంభించారు. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గంగిశెట్టి కోటయ్య, సహాయ కార్యదర్శి శ్రీ షేక్ మొహిద్దీన్‌జీలాని, పట్టణ ముస్లిం పర్యవేక్షణ యూనియన్ కార్యదర్శి శ్రీ రావెళ్ళ జాలయ్య, శ్రీ వల్లిరాములు, శ్రీ ధనిశెట్టి సుబ్బారావు, (విశాలాంధ్ర విలేకరి), మాస్టర్ శ్రీనివాస్‌లు లాగుచుండిపై సాహిత్యం పెట్టుకొని పట్టణంలో అన్ని సెంటర్లలో సాయంత్రం 5 గంటలనుండి 8 గంటల వరకు అమ్ముచున్నారు. మొదటి రోజు, రెండవరోజు అమ్మకం రు. 647-80 లకు అమ్మారు. పట్టణంలో మేధావులు, సభ్యతర గతివారు, మహిళలు, యువకులు బండివద్దకు వచ్చి ఎంతో ఉత్సాహంగా సాహిత్యం కొంటున్నారు. వీరుగాక యింకా విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన కాలేజీలవద్ద, పట్టణంలో నాలుగు సెంటర్లలో సాహిత్యాన్ని పరిగిగా అమ్ముచున్నారు.

దుప్పెల్లిలో యువజన, విద్యార్థి సమాఖ్యల ప్రాంతీయ సదస్సు

రామన్నపేట, నవంబరు 15

నల్లగొండ జిల్లా, రామన్నపేట తాలూకా, దుప్పెల్లి గ్రామంలో ఈనెల 3 వ తేదీన యువజన, విద్యార్థి సమాఖ్యల ప్రాంతీయ సదస్సు శ్రీ భాజామొహినుద్దీన్ అధ్యక్షతన జరిగింది.

సమావేశ ప్రారంభానికి ముందు శ్రీ యస్. రామకృష్ణారెడ్డి యువజన పతాకాన్ని ఆవిష్కరించారు.

సమావేశంలో 12 గ్రామాలనుండి యువకులు, విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. శ్రీయుతులు యస్. రామకృష్ణారెడ్డి, కె. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ జైహింద్‌రెడ్డి, జిల్లా యువజన నాయకులు శ్రీ బి. ప్రభాకర్, తాలూకా యువజన సమాఖ్య అధ్యక్షులు పి. రాంచంద్రం, తాలూకా నాయకులు కె. బుక్కారెడ్డిలు మారిన జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల్లో యువకులు నిర్వహించాల్సిన కర్తవ్యాన్ని వివరించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి. యాదగిరి కూడా మాట్లాడారు.

బహిరంగ సభ

రాత్రి 8 గంటలకు దుప్పెల్లిగ్రామ యువజన శాఖ కార్యదర్శి శ్రీ డి. నర్సయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభారంభానికి ముందు ఊరేగింపు జరిగింది. సభలో 2 వేల మంది పాల్గొన్నారు.

సభలో యస్. రామకృష్ణారెడ్డి, బి. ప్రభాకర్, కె. శ్రీనివాస్ రెడ్డి, డి. యాదగిరి తదితరులు మాట్లాడారు.

తదనంతరం దుప్పెల్లి పి. యాదిరెడ్డి దళంచే గొల్ల సుద్దులు ప్రదర్శింప బడింది.

మానుకోట తా॥ యువజన సమాఖ్య సమావేశం

మానుకోట, నవంబరు 15

మానుకోట తాలూకా యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం శ్రీ యం. కృష్ణమూర్తి, శ్రీ యం. డి. యాకూబ్ అధ్యక్షతన ఇటీవల జరిగింది.

సమావేశంలో రాష్ట్ర యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ యస్. రామకృష్ణారెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను యువజనుల కర్తవ్యాన్ని వివరించారు.

యువజన సమాఖ్య సభ్యత్వం 7 వేలు పూర్తి చేయుటకు, 95 శాఖలను ఏర్పాటు చేయుటకు, 100 యువజన పత్రికలు చేర్పించుటకు నిర్ణయం తీసుకున్నారు.

నిరుద్యోగులైన యువకులకు బ్యాంకు నుండి రుణాలు యిప్పించి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సమావేశంలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బండ్యాల స్వామిరెడ్డి కూడా ప్రసంగించారు.

తాలూకా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ దాసరి నారాయణ వందన సమర్పణ చేశారు.

శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా సభ

నవంబర్ ఒకటో తేదీ నుండి 4 వ తేదీ వరకు మానుకోట తాలూకా కొర్వి గ్రామంలో జరిగిన శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా బహిరంగ సభ జరిగింది.

సభకు స్థానిక గ్రామశాఖ కార్యదర్శి శ్రీ కొంతం పుల్లయ్య అధ్యక్షత వహించారు. జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యులు శ్రీ యం. వెంకటనర్సు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించి 20 అంశాల కార్యక్రమం అమలు సక్రమంగా జరిగేటట్లు చూడాలని కోరారు.

శ్రీ తమ్మెర వెంకట్రామయ్య, శ్రీ బండ్యాల సోమిరెడ్డి వక్తలు కూడా మాట్లాడారు.

ముమ్మిడివరం వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంపు

ముమ్మిడివరం, నవంబరు 16

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం గ్రామంలో పరిశోధనల ప్రారంభమైన తరుణంలో ప్రభుత్వం నిర్ణయించిన కొలిరేట్లు వ్యవసాయ కార్మికులు కోరగా డిప్యూటీ కాలీర్తు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు జోక్యంచేసుకొని రైతులు, వ్యవసాయ కార్మికుల సంయుక్తసమావేశం ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు.

అంతకు ముందు వ్యవసాయ కార్మికులు కనీసవేతన చట్టం అమలు జరపాలని కోరుతూ పై అధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఈనెల 11వ తేదీన జరిగిన సంయుక్త సమావేశంలో చట్టం ప్రకారం కొలిరేట్లు ఇచ్చుటకు రైతులు అంగీకరించారు. వ్యవసాయ కార్మికులు రోజుకు 6.30 గంటలు పనిచేయుటకు ఉదయం 9 30 గంటలకు పనిలో ప్రవేశించి సాయంత్రం 6-30 గంటల వరకు పనిచేయాలని, మధ్యలో మధ్యాహ్నం 1 గంట నుండి 2.30ల వరకు భోజనానికు సమయంగా ఉండాలని నిర్ణయం జరిగింది.

సమావేశంలో వ్యవసాయ కార్మికుల తరఫున తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ నవుల్ల సత్యన్నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ సర్కా వెంకయ్య, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నిట్టల భరతరావు, సహాయ కార్యదర్శి శ్రీ సుతపల్లి సత్యన్నారాయణ ప్రభృతులు రైతుల తరపున గ్రామసర్పంచ్ శ్రీ పి. వి. సత్యన్నారాయణరాజు, శ్రీ వి. రామచంద్ర, శ్రీ నడింపల్లి రంగరాజు, శ్రీ గాంధి వెంకయ్య తదితరులు పాల్గొని ఒప్పందంపై సంతకాలు చేశారు.

సత్తుపల్లిలో పాలేర్ల సంఘం

ఖమ్మంజిల్లా సత్తుపల్లిలో ఈనెల 11 న పాలేర్ల సంఘ సమావేశం జరిగింది.

సమావేశానికి 40 మంది పాలేర్లు హాజరయ్యారు. శ్రీ చెలగాని రాములు అధ్యక్షత వహించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ బుడెన్ సంఘ నిర్మాణం, వ్యవసాయ కార్మికుల సమస్యల సాధనను పూసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకోబడ్డాయి.

పెద్ద పాలేర్ల వేతనం సంవత్సరానికి 14 బస్తాల నుండి 16 బస్తాలకు, చిన్న పాలేర్ల వేతనం 3 బస్తాల నుండి 4 బస్తాలకు పెంపుదలకు కృషి సల్పాలని తీర్మానించారు.

సంఘానికి శ్రీ చిరుగని పుల్లయ్య అధ్యక్షులుగాను, శ్రీ చెలగాని రాములు కార్యదర్శిగాను, శ్రీయుతులు పాశం రాములు, పిట్టల వెంకటేశు, నడికొట్టు అప్పన్న కార్యవర్గ సభ్యులుగాను ఎన్నిక చేశారు.

వెట్టిచాకిరి నుండి హరిజనునికి విముక్తి

కాళహస్తి, నవంబర్ 15

చిత్తూరుజిల్లా బంగారుపాళెం తాలూకా మొలిలి గ్రామంలో శ్రీ రోటి రామయ్య అనే హరిజనుణ్ణి వెట్టిచాకిరి నుండి ఈనెల 7 వ తేదీన డిప్యూటీ తాసీల్దారు శ్రీ పి. యస్. రామచంద్రన్ విముక్తి చేశారు.

ఒక భూస్వామి వద్ద రు. 11 వందలు అప్పు తీసుకున్నందుకుగాను 10 సంవత్సరాల నుండి పైగా శ్రీ రామయ్య వెట్టిచాకిరి చేస్తున్నాడు.

వెట్టిచాకిరినుండి విముక్తి పొందిన శ్రీ రామయ్యకు 2.50 ఎకరాల భూమిని వెంటనే ప్రభుత్వం ఇచ్చింది.

ఈ జిల్లా వెట్టిచాకిరి నుండి విముక్తి పొందిన వారిలో శ్రీ రామయ్య రెండోవాడు.

141 ఎకరాల మిగులుభూమి పంపిణీ

భూ సంస్కరణ చట్టంక్రింద బంగారుపాళెం తాలూకాలో 141 ఎకరాల మిగులు భూమిని 96 మంది షెడ్యూలు కులాల, తెగల చెందినవారికి, 23 మంది వెనుకబడిన తరగతుల వారికి, మరో 4 గురు పేదలకు పంచిపెట్టారు. తాలూకాలో 816 ఎకరాలు మిగులు భూమిగా ప్రకటించబడింది. ఇందులో 636 ఎకరాల్ల విషయంలో కోర్టుల అప్పీళ్లు పెండింగులో వున్నాయి.

సల్లమడుగు గ్రామంలో ఇళ్ళస్థలాల పంపిణీ

సల్లమడుగు గ్రామంలో మూసంస్కరణల్లో భాగంగా లభించిన మిగులు భూమిని 28 మంది హరిజనులకు ఇళ్ళస్థలాల పట్టాలు పంపిణీ పట్టాలు పంపిణీ చేయబడ్డాయి.

గ్రామంలో జరిగిన కొట్లాటలో మృతి చెందిన శ్రీ అంజయ్య వారసుడు 1.50 ఎకరాల బంజరు భూమి, ఒక చింతచెట్టును పట్టా ఇవ్వబడింది.

చైనాతో సాధారణ సంబంధాల పునరుద్ధరణకు సంసిద్ధత

సోవియట్ యూనియన్, పోలెండులు సంయుక్త ప్రకటన

మాస్కో, నవంబరు 15

చైనాతో సాధారణ సంబంధాలు నెలకొల్పుకునేందుకు, సమాన, పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని పునరుద్ధరించుకునేందుకు సోవియట్ యూనియన్, పోలెండులు తమ సంసిద్ధతను నేడు పునరుద్ఘాటించాయి.

పోలిష్ వర్కర్స్‌పార్టీ కేంద్రకమిటీ ప్రతినిధివర్గం, ప్రధాన కార్యదర్శి ఎడ్వర్డ్ గీరెక్ నాయకత్వాన ఏడు రోజుల సోవియట్ పర్యటన ముగిసిన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది.

ప్రపంచ ప్రగతిశీల శక్తుల తోడ్పాటుతో సోషలిస్టు సమాజ దేశాలు జరిపిన సమన్వయ ముమ్మర కార్యాచరణ, అంతర్జాతీయ వాతావరణాన్ని మెరుగు పరచడంలో గణనీయమైన పాత్ర వహించిందని ప్రకటనలో పొక్కి చెప్పబడింది.

నాంబియా, జింబాబ్వే, దక్షిణాఫ్రికాప్రజలు తుది విజయానికి కేంద్రాలను నిర్మాణంచేందుకు జరుపుతున్న జాతీయ విముక్తి పోరాటానికి గట్టి తోడ్పాటును ఈ రెండు దేశాలు ప్రకటించాయి.

పెకింగ్‌లోని భారత రాయబారకార్యాలయంలో బాలల దినోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 16

పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయంలో నిన్న బాలల దినోత్సవం జరుపబడినట్లు ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

బాలల దినోత్సవం సందర్భంగా బాలలకు అక్కడకక్కడే చిత్రలేఖనం పోటీలుకూడా నిర్వహించబడ్డాయి. అనేక ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆసియా, యూరప్ దేశాల దౌత్య కార్యాలయాలు నడుపుకున్న పాఠశాలల నుండి బాలలు యీ ఉత్సవంలో పాల్గొన్నారు. కీ॥ శే॥ జవహర్‌లాల్ నెహ్రూ జీవితంపై తీసిన ఫిల్మును ప్రదర్శించబడింది.

భారత రాయబారి సమీపణి, భారత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఉషా నారాయణ్ బాలల వినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో బాలల దినోత్సవం

మాస్కో, నవంబర్ 15

మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో జవహర్‌లాల్‌నెహ్రూ 87 వ జన్మదినోత్సవం, భారత బాలల వినోత్సవం నేడు జరిగింది.

ఈ ఉత్సవంలో మాస్కో ప్రజలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. భారత సోవియట్ దేశాల మధ్య మైత్రి అభివృద్ధికి జవహర్‌లాల్ నెహ్రూ నిర్వహించినపాత్రను వివరించడం జరిగింది.

'వందేమాతరం' శత వార్షికోత్సవం

నెల్లూరు, నవంబరు 16

స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను తేజపరచిన 'వందేమాతరం' గీతం శత వార్షికోత్సవ సభ ఈ నెల 14 న కడప ఫీట్టు పబ్లిసిటీ డిపార్టుమెంటు ఆధ్వర్యాన ఇక్కడ జరిగింది.

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ గండికోట హనుమారెడ్డి వందేమాతరం గీతం ఆవిర్భావం, చరిత్ర వివరిస్తూ ఈ గీతం దేశ సమైక్యతకు దోహదంచేసి, ప్రజలు స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొనేందుకు ఉత్తేజపరిచిందని అన్నారు.

జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి స్వాతంత్ర్యపోరాట చరిత్రను వివరించి, దేశ సమగ్రతను కాపాడుకోవాలని కోరారు.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ విశ్వేశ్వరరెడ్డి ఉత్సవాన్ని ప్రారంభిస్తూ వందేమాతరం గీతం రచించిన శ్రీ బంకిం చంద్రకు నివాళి అర్పించారు.

శ్రీ యం. తులసి అనంత సంజీవరెడ్డి(ఎం. ఎల్. సి.) వి. వెంకటశేషయ్య, సర్జిస్ట్రార్ ఎన్. ఎస్. (యూత్ ఆఫీసర్ హైదరాబాద్) సుకుమార్‌రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

జిల్లా సమాచారశాఖ అధికారి శ్రీ యం. చంద్రశేఖరయ్య వందన సమర్పణ చేశారు.

నేత్ర చికిత్సాశిబిరం ముగింపు

పది రోజులపాటు యిక్కడ నిర్వహించబడిన ఉచిత నేత్ర చికిత్సాశిబిరం యీ నెల 11 వ తేదీన ముగిసింది.

ఈ శిబిరంలో 114 కాటరాక్టు ఆపరేషన్లు చేశారు. జిల్లా జడ్జి శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి రోగులకు కళ్ళజోళ్ళు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ సి. అర్జునరావు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ అనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ జి. రామచంద్రారెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ రేచాల సుబ్బారావరెడ్డి (రోటరీ క్లబ్ అధ్యక్షులు), శ్రీ గోపాల కృష్ణారెడ్డి (మాజీ జిల్లాపరిషత్ చైర్మన్), శ్రీ ఎ. సి. సుబ్బయ్య (లైన్స్ క్లబ్ అధ్యక్షులు) ప్రసంగించారు. (వి.వి.)

అర్హులైన బి. యిడి. లను అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి

కడప, నవంబర్ 15

అర్హులైన బి. యిడి. లను అప్‌గ్రేడ్ చేయాలని ఇటీవల జరిగిన కడప జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

సమావేశానికి శ్రీ ఎస్. సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఒక పద్ధతిని రూపొందించాలని, కంటిజెన్సీ సిబ్బందితోసహా అందరికీ ఇంటి అద్దె అలవెన్సు, వైద్య సౌకర్యాలు కల్పించాలని ఇంకా కొన్ని తీర్మానాలు సమావేశం ఆమోదించింది.

కుటుంబనియంత్రణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పూర్తిగా సహకరించాలని సమావేశం కోరింది. అయితే జీతాలు, ఇంక్రిమెంట్లు నిలుపుదల లాంటి చర్యలను గర్హించింది.

సమావేశంలో రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు శ్రీ విజయమోహన్ మాట్లాడుతూ ఫెడరేషన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

పిడుగుపడి యువకుని మృతి

తిరుపతి, నవంబరు 15

ఈ నెల 10వతేదీన సాయంత్రం పిడుగు పడి ఇంజనీరింగ్ కళాశాల పర్ణ చెట్టుక్రింద నిలబడివున్న 20 సంవత్సరాల యువకుడు మృతిచెందాడు.

ఆ యువకుడు ఆర్కోణం చెందిన వాడుగా చెప్పబడుతోంది.

గత నాలుగురోజులుగా తిరుపతి చుట్టుపట్ల ప్రాంతాలలో వర్షాలు పడుతున్నాయి.

బంగారుపాళెం ఫిర్కాలో 5 ఇరిగేషన్ పథకాలు

చిత్తూరు జిల్లా బంగారుపాళెం ఫిర్కాలో రు. 66.47 లక్షల వ్యయంతో 5 మైనర్ ఇరిగేషన్ పథకాలను చేపట్టడానికి ప్రభుత్వం అంగీకరించిందని రాయలసీమ అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ ఎన్. పి. వీరరాఘవులునాయుడు పత్రికలవారికి ఇటీవల తెలిపారు.

ఆ మైనర్ ఇరిగేషన్ పథకాలు : గొరిచెరువు, చీకల చెరువు, చీపున్న చెరువు, కొత్తచెరువు, తెల్లగుండ్ల చెరువులని అయన తెలిపారు.

పాఠకుల లేఖలు

ఒకే పేరుగల 'ఊరు'ల వల్ల పెరుగుతున్న 'గజిబిజి'

మహాశయా !

ఒకే పేరుగల పల్లెలు, పట్టణాలు ఆంధ్ర దేశంలో చాలా వున్నాయి. పేర్లలో వున్న సామ్యంవల్ల ఏర్పడే అస్పష్టత అయా ప్రాంతాల ప్రజల నిత్య వ్యవహారాలలో అనేక అటంకాలు, యిబ్బందులు కలిగిస్తున్నవి.

ఉదాహరణకు అత్మకూరు అనే పేరుగల పూళ్ళు ఒక కర్నూలు జిల్లాలోనే రెండున్నాయి. ఎవరైనా అడిగితేనే ఏ ఊరువేరో పరిష్కరించక, విషయపరిధిగా వివరణ చెప్పక తప్పని పరిస్థితి సాధారణమైంది. కారణం యీ పేరున్న ఊళ్లు పొరుగు జిల్లాలైన నెల్లూరు, మహబూబ్‌నగర్‌లలో మరో రెండు వుండటమే.

ఇక పేర్ల పోరికవల్ల కలుగుతున్న యీ అయోమయ పరిస్థితి నిత్య వ్యవహారాలలో తప్పక పొరపాటేనాకయీ అస్పష్టత, 'గాభరా' కారణంగాతంతపాలా శాఖవారు ఉత్తరాలేగాక, బంగీలను కూడా ఒక చోటకు పంపిస్తున్నారు. ఒక చోటకు పంపేసిన సందర్భాలను తెచ్చిపెట్టాయి.

ఈ గజిబిజి పరిస్థితి తొలగించటానికి ప్రభుత్వం, పెద్దలు పూనుకొనాలని కోరుతున్నాను.

ఇక పోతే కర్నూలు జిల్లాలో ఆత్మకూరు స్వతంత్ర తాలూకా కేంద్రం కూడా కానున్న సందర్భంగాను, తెలుగు వ్యాకరణ రీత్యా అప్రశస్త భాషా స్వరూపం వున్న దృష్ట్యాను యీ ఊరిపేరు 'ఆత్మపురం' లేదా 'ఆత్మపురి' అని మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
కె. అర్. హనుమంతరెడ్డి,
వడ్ల రామాపురం,
(వయా) ఆత్మకూరు.

8 నెలలుగా జీతాలు లేవు!

మహాశయా,

హుజూర్‌నగర్ డివిజనులోని సి. ఎం. ఎస్. మిషన్ కంట్రోలులో వున్న ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న 16 మంది ఉపాధ్యాయులు 8 నెలలుగా జీతాలు లేక బాధపడుతున్నారు.

ప్రభుత్వం ఈ పాఠశాలను స్వాధీనం చేసుకుంటేనే యీ పరిస్థితి మెరుగుపడుతుంది.

మేనేజమెంటు, ప్రభుత్వం యీ విషయమై సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
నిల్లి నోబ్
ప్రధాన కార్యదర్శి
హుజూర్‌నగర్ తాలూకా, విద్యార్థి ఫెడరేషన్.

బ్యాంకుల అప్పుకు అర్హత ఏది ?

మహాశయా !

సొంత ఆస్తి లేని వాడు బ్యాంకు నుండి అప్పు పుచ్చుకోవేందుకు హామీదారు అవసరం అన్నంతవరకు బాగానే వుంది. హామీదార్లుహామీపత్రంపై సంతకం పెట్టమనటం కూడా బాగానే వుంది.

కానీ హామీదారు ఆస్తి దస్తావేజులు బ్యాంకువారి ఆధీనంలో పెట్టమనటం ఎంత వరకు సమంజసం ? ఏ హామీదారు అంగీకరిస్తారు.

నూటికి ఒకరు అంగీకరించినా, ఆ అతి మంచితనం ఏ ఒక్కరికో మాత్రమే ఉపయోగపడుతుంది.

కనుక బ్యాంకుల అధికారులు మారుతున్న పరిస్థితుల కనుగుణంగా యీ నిబంధనలను సవరించాల్సిందిగా కోరుతున్నాను.

ఇట్లు
సి హెచ్. మోహనరావు
భద్రాచలం.

సందిగామ తాలూకాలో సహాయ చర్యలు అమలు జరపాలి!

మహాశయా !

కృష్ణాజిల్లా సందిగామ తాలూకాలో రైతాంగం మున్నెన్నడూ లేనంత యిబ్బంది నెదుర్కొంటున్నది.

మొదట వర్షాలవల్ల పునాస పైర్లు తర్వాత వర్షాభావం వల్ల వర్షంకొన్న తడితగ్గి ముఖ్యమైన అపోరపంటలు, అదాయపు పంటలయిన పత్తినియా పొగాకు, మిర్చి వెన్న తినిపోయాయి.

పొగాకు, మిర్చి రెండు,మూడు సార్లుగా పైర్లు వేసి ప్రతిసంవత్సరం కన్నా మూడు రెట్లు చేయాల్సివచ్చింది. అయినా పైర్లు కోయలేదు.

ఈ తాలూకాలో సాధారణ 20 వేల ఎకరాలలో సాగు చేయబడి దాదాపు రు. 7 లక్షల వాణిజ్య పన్నును, కొన్ని కోట్ల విదేశీమారక ద్రవ్యాన్ని చెల్లించే పత్తినియాసాగుదారులు పొలానికి నీళ్లఎకరాలు సాగుచేయబడి, రు. 2 లక్షల వాణిజ్య పన్ను చెల్లించే మిర్చిపైరు పూర్తిగా మాడిపోయింది.

పండలాలపలు లీడుసంచన సాగర్‌నీరు ఉపయోగపడుతలేదు.

కనుక ప్రభుత్వం వెంటనే ఈ సంవత్సరం వాణిజ్యపన్ను రద్దుచేయాలని, పన్ను రెమిషన్ యివ్వాలని, లెవీ పనులు నిలుపుదల చేయాలని, 'గోడౌన్', 'బ్రాంచ్‌లు, బ్యాంకులు విరివిగా యివ్వాలని, సాగర్ పంటకాల్వలు లీకేసి, పొగుకై రైతులకు విడిగా నీరివ్వాలని, సందిగామ ఏరియాలో ఎత్తిపోతల పథకం ప్రభుత్వం ఉచితంగా చేపట్టాలని సరఫరా చేయాలని కోరుతున్నాను.

ఇట్లు,
బి. ఎస్. జి. కృష్ణమూర్తి,
సర్పంచ్,
బ్రెజ్వెళ్ళపాడు.

20 రూపాయల జీతం 'వెట్టిచాకిరి' కాదా!

మహాశయా !

బుర్గంపాడు సమీపంలోని కీతాలపు నగరం గ్రామానికి చెందిన గంగాధరి చిన్నపకీయ అనే హరిజనునకు తన ఆరాధీ 800 రూపాయలు అప్పుయిచ్చి, నెలకు 20 రూపాయల జీతంతో ఆ అప్పు తీరేదాకా పని చేయాలని నిర్బంధించటమే వెట్టిచాకిరి అవుతున్నదేని, బాలబాలని ఆ జీతంతో తన పిల్లలు, భార్య బ్రతకడం చాలా కష్టంగా వుందని తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యాలయానికివచ్చిమొర పెట్టుకున్నాడు.

తనకు జరిగిన అన్యాయం జిల్లా, తాలూకా అధికారుల దృష్టికికూడా తీసుకెళ్ళానని చెప్పారు.

కనుక ఇది కట్టుబానిసత్వమో, వెట్టిచాకిరియో, కాదనుకునే దోరణి నుండి అధికారులను మార్చి, చట్టాల అమలు పట్టుదలగా సాగేటట్టు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
డి. పున్నంచంద్
కార్యదర్శి
బూర్గంపాడు తాలూకా కమ్యూనిస్టు సమితి.

తెలుగు టైపు మిషన్ల కోసం... పరీక్షా బ్యాచీల మార్పుకోసం

మహాశయా !

మన తీయని తెలుగు భాషను అధికార భాషగా జిల్లా స్థాయిలో అభివృద్

జెనీవా మహాసభ నిరవధిక వాయిదా

జెనీవా నవంబరు 14

రెండు రోజుల విరామం అనంతరం నేడుదయం తిరిగి ప్రారంభమైన జెనీవా మహాసభ నిరవధికంగా వాయిదా పడింది. రొడీషియాకు స్వాతంత్ర్యం ప్రకటించే తేదీ గురించి అధ్యక్షులు బిషప్ రిచర్డ్ చేసిన ప్రతిపాదనలను ఆఫ్రికా ప్రతినిధులు సరిలించే అవకాశం కల్పించేందుకు మహాసభ వాయిదా వేసినట్లు బ్రిటన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

జింబాబే దేశభక్తియుత సంఘటన నాయకులు రెవర్డ్ సుగాబే, జోషువా నకోమోలు మహాసభను వాయిదా వేయవలసిందిగా కోరారని ఆయన చెప్పారు.

నేడుదయం జరిగిన ఈ మహాసభలో జింబాబే దేశభక్తియుత సంఘటన నాయకులలోబాటుగా బిషప్ అబెల్ ముజొర్వా, రెవరెండ్ సందింగి సిరోలే నాయకత్వానగల జాతీయ ప్రతినిధివర్గాలుకూడా పాల్గొన్నాయి. రొడీషియా ప్రధానత్వ మంత్రిగానికి విదేశాంగ మంత్రి పీటర్ వంకర్ బైర్ నాయకత్వం వహించారు.

జాంబియా, మొజాంబిక్, టాంజానియా, బోట్స్వానా, ఆఫ్రికా పర్వతాల సంస్థలుకూడ కూడా మహాసభలో పరిశీలకులు పాల్గొన్నట్లు తెలుస్తున్నది.

బ్రిటన్ ప్రతిపాదనలు

రొడీషియాలో మెజారిటీ ఆఫ్రికీయులకు అధికారాన్ని బదిలీ చేయటానికి సంకల్పించి బ్రిటన్ నేడు నూతన రాజీ ప్రతిపాదనలను చేసింది.

మహాసభ అధ్యక్షుడయిన బ్రిటన్‌కు చెందిన జనవరి రిచర్డ్, అధికారాన్ని మెజారిటీ ఆఫ్రికీయులకు 1978 మార్చి ఒకటవ తేదీ లోపుగా బదిలీ చేయాలని ప్రతిపాదించారు. ఇందుకు అవసరమయిన రాజ్యాంగ, శాసనపర విధానాలు ముందుగా పూర్తయితే 1977 డిసెంబర్ ఒకటవ తేదీ లోపునే అధికార బదిలీ జరగాలన్న నిబంధన కూడా ఆ ప్రతిపాదనలో వుంది.

ఈ ప్రతిపాదనపట్ల రకరకాల అభిప్రాయాలను మంగళవారాంతాలు తెలియజేస్తామని ఆఫ్రికా జాతీయ నాయకులు ముగాబే, జోషువాలోమాలు నేడు ప్రకటించారు.

అధికార బదిలీ గడువును 1977 డిసెంబరుగా నిర్ణయించాలని, అవసరమైతే 1978 మార్చి వరకు ఈ గడువును పొడిగించాలని వారు కోరారు.

సల్లధనం వెలికితీతకు పాకిస్తాన్‌లో ఉద్యమం

న్యూఢిల్లీ, నవంబరు 15

సల్లధనాన్ని వెలికితీసి, ఆదేశిత సిర్మాణించేందుకు జనాల పెరుగుదలను అరికట్టే నిమిత్తం పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ఉద్యమాన్ని ప్రారంభించింది.

తమ సంపదను ప్రకటించనందుగాను 500 మందిపై విచారణ జరుగుతున్నదని ఆర్థిక మంత్రి రాజాదుర్రాజ్ అహమద్ ఇటీవల జాతీయ అసెంబ్లీలో పేర్కొన్నారు. సేవ్వందంగా ప్రకటించడానికిగాను ఆగస్టు 31 వ తేదీ వరకు ప్రభుత్వ గడువు ఇచ్చిందని, ఆ తర్వాత గడువును అక్టోబరు 31 వరకు పొడిగించిందని ఆయన తెలిపారు.

ప్రభుత్వం ప్రత్యేక పన్ను రాయితీ లేట్లను ప్రకటించినందుకు ఆగస్టు నాటికి రు. 146 కోట్లు మొత్తం ప్రకటింపబడిందని అక్టోబరు 31 నాటికి ఆ మొత్తం రు 4 కోట్లు మాత్రమే పెరిగిందని అన్నారు.

పెరుగుదలకు నిద్ర మాత్రల ముప్పు

న్యూఢిల్లీ, నవంబర్ 15

నిద్ర మాత్రల్ని అదే పనిగా మింగితే అవి అలవాటుగామారడం అటుంచి శరీరం పెరుగుదల దెబ్బతింటుంది.

ఈ విషయమై పరిశోధన చేసిన "ఎడింబరో స్కీప్ లాబొరేటరీ" ఇలా చెప్పింది:

మనం గాఢ నిద్రలో ఉన్నప్పుడు పెరుగుదల హార్మోన్ అనే రసాయనాన్ని శరీరం ఉత్పత్తి చేస్తుంది. ఇది శక్తి పునర్ధరణకూ పెరుగుదలకూ దోహదపడుతుంది. ఒక మనిషి గాఢ నిద్రలేకుండా పోయిందనుకోండి-పని గంటల్లో అలసి సొలసిన మెదడు, శరీరం భాగాలు అతని రాత్రి విశ్రాంతిలో జుంజుకోవు.

చాలా రకాల నిద్ర మాత్రలు పురోగతి హార్మోన్ ఉత్పత్తిని తగ్గిస్తున్నాయని దావింత దయరోంపి. దానివల్ల నిద్రలో సుఖంగా పుంజుకునే అవకాశం కలగకుండా లేదు.

నిద్ర మందులు మానేసిన తర్వాత ఒకటి రెండు వారాలు నిద్రపట్టనివట్టుగా ఒకటి రెండు రాత్రులు మాత్రం కొద్ది నిద్ర రావచ్చు ఇది కేవలం తాత్కాలికం ఉపశమన మాత్రమే.

రామచంద్రన్ మృతి

న్యూఢిల్లీ, నవంబరు 15

గత ఫిబ్రవరిలో పి. టి. ఐ. జనరల్ మేనేజర్‌గా పదవి విరమణ చేసిన శ్రీ కె. ఎస్. రామచంద్రన్ నేడిక్కడ కన్నుమూశారు. అయన వయస్సు 63 సంవత్సరాలు.

అయనకు భార్య, నలుగురు కుమారులు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

అయన 1951 లో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. సి. రాజగోపాలాచారితోపాటు జైలు శిక్షను అనుభవించారు.

క్రికెట్ టెస్టు టర్నర్ వ్యాఖ్య

బొంబాయి, నవంబరు 15

మొదటి టెస్టులో విజయం సాధించిన భారత జట్టు మంచిది. అయితే విజయం సాధించ వలసి నంత మంచిది కాదు అని న్యూజిలాండ్ జట్టు కెప్టెన్ గ్లెన్ టర్నర్ వ్యాఖ్యానించారు.

రెండవ ఇన్నింగ్స్‌లో మా జట్టు పుంజుకుందని సమస్యలను ఎదుర్కొంది. డిక్లరేషన్ మాకు విజయం సాధించే అవకాశాన్నియివ్వలేదు. కాబట్టి మా లక్ష్యం డ్రా చేయడమే అని అన్నారు.

పిచ్ స్పిన్ బౌలర్లకు అనుకూలంగా వుంది. మొదటి రెండు రోజులు మాత్రమే మీడియం పేస్ బౌలర్లకు అనుకూలంగా వుంది. టాస్ గెలవడం భారతకు కొంత ప్రయోజనం చేకూర్చింది. టాస్ నేను గెల్చినట్లయితే పరిస్థితి మరో విధంగా వుండేది అని అయన అన్నారు.

వేడి వ్యాఖ్య

ఈ టెస్టులో మేము విజయం సాధించడం శుభసూచకం. అనేక నెలల విరామం అనంతరం మా లక్ష్యాన్ని టెస్టుపోటీలో పాల్గొని విజయం సాధించడం శుభారంభం అని భారతజట్టుకెప్టెన్ వేడి వ్యాఖ్యానించారు.

ఈ సీజన్ ముగిసే లోపు భారత జట్టు మరో 7 టెస్టు మ్యాచ్‌లలో పాల్గొనవలసి వుందన్నారు.

మరో ఇద్దరు లేక ముగ్గురు న్యూజిలాండ్ ఆటగాళ్ళు మరి కొంత సేపు నిలిచినట్లయితే పరిస్థితి మరో విధంగా వుండేది. అయితే రెండవ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే గ్లెన్ టర్నర్ వికెట్టను పడగొట్టిన మదన్‌లాల్ విజయానికి మార్గం సుగమం చేశాడు అని అయనన్నారు.

ఈ విజయంతో భారత్ అదనాళ్ళు నైతిక స్థాయి బాగా పెరిగిందన్నారు.

చౌ-ఎన్-లై హత్యకు చియాంగ్‌చింగ్ యత్నం

పెకింగ్, నవంబరు 15

1971 లో లిన్‌పియావ్ సంఘటన సంభవించిన వస్తుంతగా ప్రధాని చౌ-ఎన్-లై విమానాన్ని కూల్చి వేసేందుకు మేడమ్ చియాంగ్‌చింగ్ ప్రయత్నించారు.

సరిహద్దు ప్రాంతమైన యునాన్‌లో ఒక ఉన్నత సీనియర్ అధికారికి మేడమ్ చియాంగ్, అప్పటి రక్షణ మంత్రి మార్షల్ లిన్ పియావ్ ఒక టెలిగ్రాం పంపారు

"మీ భూభాగం మీదకు నేను ఒక శత్రు విమానం వస్తుంది. దానిని కూల్చి వేయవలసిందిగా ఉత్తర్వు లివ్వు" అని టెలిగ్రాంలో కోరారు.

ఆ టెలిగ్రాం విమానాన్ని కూల్చి వేయడానికి ఉడులుగా ఆ విమానాన్ని బలవంతంగా దించి, అందులో చౌ ఎన్ లై ప్రయాణం చేస్తున్నట్లు కనుగొన్నాడు.

సిద్ధపడియున్న రాష్ట్రవర్గాలు పై విషయాన్ని నేడు వెల్లడించినట్లు అధికారపైనా వర్గాలు తెలిపాయి.

పెకింగ్‌లో భూకంపం

పెకింగ్, నవంబరు 15

నేటిరాత్రి పెకింగ్‌నగరంలో స్వల్పంగా భూమి కంపించింది'

భూప్రకంపనకు తలుపులు, కిటికీలు కొట్టుకోవడంతో ప్రజలంతా భయభ్రాంతులతో ఇళ్ళలోనుంచి వీధుల్లోకి పరుగులు పెట్టారు.

భారత కాలమానం ప్రకారం రాత్రి 7.25 నిమిషాలకు 20 క్షణాలపాటు భూమి కంపించింది. ఈ విషయమై వెంటనే అధికారుల వ్యాఖ్య ఏదీ విలువడ లేదని రాయిటర్ వార్తా సంస్థ.

జపాన్‌లో ఎన్నికల ప్రచారం

టోక్యో, నవంబరు 15

జపాన్‌లో డిసెంబరు 5 న జరుగనున్న పార్లమెంట్ దిగువసభ ఎన్నికల ప్రచారం నేడు లాంఛనంగా ప్రారంభమైంది.

511 సభ్యులుగల ఈ సభకు 900 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

1955 నుండి అధికారంలోగల లిబరల్ డెమోక్రటిక్ పార్టీలో చీలిక ఏర్పడింది. పార్టీలోని రెండు గ్రూపులు రెండు ఎన్నికల ప్రచార కార్యాలయాలను ఏర్పరచుకొని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాయి.

విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్స్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీ రాజారాం.

రాష్ట్రంలో ఉత్పత్తి అయిన సరుకుల కొనుగోలుకు నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 15

రాష్ట్రంలో ఉత్పత్తి అయిన వాటిలో నాణ్యత గలిగి వుండే ప్రభుత్వ అవసరాలకు సరిపోయే వస్తువు లన్నింటిని విడిగా కొనుగోలు చేయాలన్న నిర్ణయం నేటి మంత్రి మండలి తీసుకుందని చిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీ వారాణాస్వామి నేడిక్కడ వెల్లడించారు.

రాష్ట్రి అవతరణ ద్విదశాబ్ద్యుత్సవాలను నేడు రాష్ట్రి పారిశ్రామిక విభాగం నిర్వహిస్తున్న సందర్భంగా చిన్న తరహా పరిశ్రమల శాఖ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఇక్కడికి 20 కిలో మీటర్ల దూరంలో గల జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో 5 కొత్త పరిశ్రమలను మంత్రి ప్రారంభించారు.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల ఉత్పత్తి అయిన వస్తువుల విక్రయం కాక మూలపడిన చిన్న తరహా పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

విక్రయ సదుపాయాలకొరత, పర్చింగ్ పెట్టుబడులు లేక మూత పడిన పరిశ్రమలను పేర్కొంటూ, వాటి ప్రభుత్వంతో సహకరించితే అవసరమయ్యే ఆర్థిక సహాయం చేయడానికి వాటిని తిరిగిపునరుద్ధరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

గత జనవరి నుండి స్థాపించిన కొత్త పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభమైన నాటి నుండి 3 సంవత్సరాల పాటు పనిచేయగల చిన్న ఎడ్యుకేటరీపై గల 25 శాతం రిబేటును ప్రస్తుతం నెలకొల్పబడి వుండి స్వయం సమృద్ధి కొరకై విస్తరించేవన్నలో వారికి చేసిన పై రిబేటు వర్తించవలసి అన్న నిర్ణయం కూడా నేటి మంత్రిమండలి తీసుకుందని ఆయన తెలిపారు.

రాష్ట్రి ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ, పారిశ్రామిక, రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందడంద్వారా కేవలం జీవనోపాధిగా

రాష్ట్రంలో ప్రతి పంట విస్తీర్ణం పెరుగుదల

హైదరాబాద్, నవంబరు 15

1976 సెప్టెంబర్ చివరకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పండించిన ప్రాంతం 2,73,400 హెక్టార్లు, గత సంవత్సరం ఇదే కాలంలో ప్రతి పండ 2,53,000 హెక్టార్ల లో పండించారు.

రాష్ట్రంలో 1976-77 లో రెండవ సారి తయారు చేసిన నివేదిక ప్రకారం 8 శాతం ప్రాంతంలో ఎక్కువగా ప్రతి పండించారు.

రాష్ట్రంలో అధికంగా వర్షాధారంపైన మాత్రమే పండిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రతి పెద్దుగుడం జూన్‌నుండి సెప్టెంబర్ నరకు సాగింది.

ఖరీఫ్‌సీజన్‌లో రాష్ట్రంలో అధికంగా ప్రతిని పండించే జిల్లాలు, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, అనంతపూర్, కడప, తెలంగాణా ప్రాంతంలో ఆదిలాబాద్ రాష్ట్రంలో మొత్తం ప్రతి పండించిన ప్రాంతంలో పైన పేర్కొన్న రాష్ట్రాలు 98 శాతం ప్రతిని పండించాయి.

కడపజిల్లాలో పేరే పంట నుండి ప్రతికి మార్పుదంపల్లనూ ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో పండించడం వల్లను ప్రతి పంట విస్తీర్ణం పెరిగింది.

44 వ రాజ్యాంగ సవరణ బిల్లు ధృవీకరణ

త్రిపుర శాసన సభచే

అగర్తాల, నవంబరు 15

పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన 44 వ రాజ్యాంగసవరణ బిల్లును త్రిపుర శాసన సభ నేడు ధృవీకరించింది.

రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ మనోరంజన్‌నాథ్ ఈ ధృవీకరణ తీర్మానాన్ని ప్రతిపాదించారు. మూజువాణి ఓటులో ఆమోదించడం జరిగింది.

హర్యానా విధాన్ సభ ధృవీకరణ

చండీగఢ్, నవంబర్ 15

హర్యానా విధాన్ సభ 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును నేడు ఏకగ్రీవంగా ధృవీకరించింది,

ఎ.ఐ.సి.సి తీర్మానాలకు తుదిరూపం

న్యూఢిల్లీ, నవంబరు 15

నవంబరు 21 నుండి గౌహతిలో జరుగనున్న ఎ.ఐ.సి.సి సమావేశాలలో చర్చకు వచ్చే ముసాయిదా తీర్మానాలను కాంగ్రెస్ కార్యవర్గం నేటి రాత్రి తుదిరూపమిచ్చింది.

రాజకీయ పరిస్థితి, ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ పరిస్థితులపై ముసాయి తీర్మానాలను కార్యవర్గం నేటి సమావేశంలో ఆమోదించింది.

తీర్మానాలకాని ముఖ్యాంశాలను ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూచిముఖర్జీ పత్రికల వారికి వివరించారు.

రాజకీయ తీర్మానంలో రాజ్యాంగ సవరణలను, లోక్‌సభ గడువును ఒక సంవత్సరం పొడిగించడాన్ని వివరించినట్లు ఆమె తెలిపారు.

రాజ్యాంగ సవరణలను ఆమోదించినందుకు ఈ తీర్మానం ప్రభుత్వాన్ని అభినందిస్తుంది.

లోక్‌సభ గడువును ఎందుకు పొడిగించవలసివచ్చిన అ తీర్మానంలో వివరించబడింది.

తీర్మానాలపూర్తి పాఠం రేపు విడుదల చేయడం జరుగుతుంది.

చౌకగా పరకుల అమ్మకం

సూపర్ బజార్ లకు ముఖ్యమంత్రి సలహా

హైదరాబాదు, నవంబరు 15

పండల తరుణంలో ఉత్పత్తి ప్రాంతాల నుండి సూపర్ బజార్‌లు సరుకులను చౌక ధరలకొని వినియోగదారులకు చౌకగా అమ్మే ప్రయత్నాలను సాగించాలని నేడిక్కడ ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సహకార సంఘాల సమాఖ్య (ఫెడ్‌కప్) ప్రాంతీయ పరిషత్ కేంద్రానికి, మిల్లు వస్త్రాల దుకాణ అమ్మకాల ప్రదర్శనశాలను నేడు సాయంత్రం శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ద్విదశాబ్ది వార్షికోత్సవాల సందర్భంగా ఫెడ్‌కప్ కార్యాలయంవద్ద ఏర్పాటుచేసిన ఈ ఉత్సవానికి సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షత వహించారు.

శ్రీ బత్తిన ప్రసంగిస్తూ సంచార్ సూపర్ బజార్‌లు పట్టణాలకే పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించవలసిన చౌక ధరలకు సరుకులను అందజేయాలని సూచించారు.

పరిశ్రమోగదారుల సహకార సంఘాలు అనే సూపర్ బజార్‌ని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ సత్యారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ధరల పెరుగుదలను అరికట్టడంలో సూపర్‌బజార్‌లు ప్రముఖ పాత్ర వహించాలని శ్రీ సత్యారెడ్డి అన్నారు.

ఉత్పత్తిదారుకి సాగి సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన వివరించారు.

ఇక్కడికి 20 కిలో మీటర్ల దూరంలో గల జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో 5 కొత్త పరిశ్రమలను మంత్రి ప్రారంభించారు.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల ఉత్పత్తి అయిన వస్తువుల విక్రయం కాక మూలపడిన చిన్న తరహా పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

విక్రయ సదుపాయాలకొరత, పర్చింగ్ పెట్టుబడులు లేక మూత పడిన పరిశ్రమలను పేర్కొంటూ, వాటి ప్రభుత్వంతో సహకరించితే అవసరమయ్యే ఆర్థిక సహాయం చేయడానికి వాటిని తిరిగిపునరుద్ధరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

గత జనవరి నుండి స్థాపించిన కొత్త పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభమైన నాటి నుండి 3 సంవత్సరాల పాటు పనిచేయగల చిన్న ఎడ్యుకేటరీపై గల 25 శాతం రిబేటును ప్రస్తుతం నెలకొల్పబడి వుండి స్వయం సమృద్ధి కొరకై విస్తరించేవన్నలో వారికి చేసిన పై రిబేటు వర్తించవలసి అన్న నిర్ణయం కూడా నేటి మంత్రిమండలి తీసుకుందని ఆయన తెలిపారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ, పారిశ్రామిక, రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందడంద్వారా కేవలం జీవనోపాధిగా

సెలవు, యితర సౌకర్యాల విస్తరణ

హృద్రోగంతో బాధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 15

హృద్రోగంతో బాధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సెలవు యితర సౌకర్యాలను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

టిప్టు, స్టెంట్, బ్యూబిక్కు లోనైన, హృదయానికి అవస్థతతో బాధపడుతున్న 6 గురు ఉద్యోగుల విషయంలో వారి పేరన పడిన తరో సమిత్తం లేకుండా 6 మాసాలపాటు పూర్తి వేతనాలు చెల్లించడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ఈ సౌకర్యాన్ని హృద్రోగంతో బాధ పడుతున్న వారికి కూడా విస్తరించాలా లేదా అన్న సమస్య యిప్పుడు ఉత్పన్నం అయింది.

ప్రభుత్వం ఈ విషయాన్ని ఉగ్రత్తగా పరిశీలించిన అనంతరం గుండె జబ్బుతో బాధపడుతున్న క్రమబద్ధమయిన ప్రభుత్వ ఉద్యోగు లందరికీ ఈ సౌకర్యాన్ని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

హైదరాబాదు సివిల్ సర్వీసుల నిబంధనలలోగల 3 రకాల సెలవు నిబంధనలు వర్తించే ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి.

గుంటూరులో ఎ. ఐ. టి. యు. సి. వార్షికోత్సవాలు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 15

ఎ. ఐ. టి. యు. సి నిలువు సమావేశం వారోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా ఈ రోజు సాయంత్రం యిక్కడి మల్లయ్య లింగం భవనంలో ఎ. పి. టి. యు. సి ఆధ్వర్యంలో కార్మిక సంఘ కార్యకర్తల సమ్మేళన సమావేశం జరిగింది.

సమావేశానికి ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి శ్రీ జి. సూర్యం అధ్యక్షత వహించారు.

ఎ. పి. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ కనకదుర్గయ్య, జాయింట్ సెక్రటరీలు యు.సి.టి.యు. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జె. మోహన్‌రావు, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు, జి. సూర్యంలు ఎ.ఐ.టి.యు.సి. వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు.

రేపటి నుండి 21 వ తేదీ వరకు కార్మికులు అత్యధికంగా నివసించే పేటలలో, పరిశ్రమలలో సభలు, సమావేశాలు జరిపి ఈ వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించాలని 21 వ తేదీన పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పురోగంపు జరిపి జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం యిచ్చి, అక్కడే బహిరంగసభ జరపాలని నిర్ణయించారు.

'లఘు ఉద్యోగరత్న' అవార్డులు

న్యూఢిల్లీ, నవంబరు 15

లఘు పరిశ్రమల రంగంలో సేవలు చేసినందుగాను ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమల డైరెక్టర్ శ్రీ పి. యస్. కృష్ణన్, చేనేత లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ శ్రీ కృష్ణమూర్తులకు 1976 సంవత్సరానికి గాను లఘు ఉద్యోగరత్న అవార్డులను నేడు ప్రదానం చేశారు.

ఇక్కడ ఏర్పాటు చేసిన యువ పారిశ్రామికవేత్తల ద్వితీయ సమావేశంలో కేంద్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ సయ్యద్ మీర్‌ఖాసిం వారికి అవార్డులను అందజేశారు.

లఘు ఉద్యోగ్ ప్రత్యేక అవార్డులను శ్రీమతి లీలా దామోదర్ మీనన్, శ్రీ వసంత పాతి (ఇద్దరూ పార్లమెంటు సభ్యులు) లకు యివ్వడం జరిగింది.

బెంగుళూరు, నవంబరు 15

కర్నాటక ప్రభుత్వం 20 పని సభ్యులు 10 న్యాయ సహాయక సంస్థను నియమించింది.

ఇజ్రాయిల్‌ను ఒప్పించేందుకు అగ్ర రాజ్యాల యత్నాలు

కైరో, నవంబరు 16

పాలస్తీనియన్లు వచ్చే ఏడాది ప్రారంభ సమస్యే జెనీవా సభకు హాజరు కావలసిందిగా ఇజ్రాయిల్‌ను అమెరికా, సోవియట్‌లు ఒప్పించడానికి యత్నిస్తున్నాయని ఈజిప్టు అధ్యక్షుడు సాదాత్ అన్నారు.

పాలస్తీనా వారితోసహా అన్ని పక్షాలు హాజరయ్యే జెనీవా సభకు రావడ మొక్కటే ఇజ్రాయిల్‌కు మార్గమని తెలిపారు. 1973 అక్టోబరు యుద్ధం తర్వాత డిసెంబరులో జెనీవాసభ ప్రారంభమై త్వరలోనే వాయిదా పడింది.

ఖమ్మంజిల్లాలో సహాయక చర్యలకై విజ్ఞప్తి : రైతు సంఘ కార్యవర్గ తీర్మానం

ఖమ్మం, నవంబరు 15

ఖమ్మంజిల్లాలో రైతాంగానికి ఎదురైన పరిస్థితిని ప్రభుత్వం సరిచేసి తక్షణమే సహాయక చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రైతు సంఘ కార్యవర్గం ఆగస్టు 8 న సమావేశాన్ని తీర్మానించింది.

సమావేశానికి జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ కర్నాటి కృష్ణయ్య అధ్యక్షత వహించారు.

ఈ సంవత్సరం జిల్లాలో ఏర్పడిన అతి వృష్టి అనావృష్టివల్ల పునాస పైర్లు దెబ్బతినడం తర్వాత అధిక వర్షాలతో వేసిన మిర్చి, టమాటలు, వేరుశనగ, కంది, పసుపంట పప్పు జొన్న పంటలకు జరిగిన నష్టాన్ని గురించి సమావేశం చర్చించింది.

టిస్టురెమెడీస్ యివ్వాలని, నాణ్యతపంటల పన్ను రద్దుచేయాలని, సహకార, బ్యాంకులు, ఎల్.ఎం.డి. తదితర బ్యాంకులు అప్పులు వాయిదా వేయాలని, అనంతరం రైతాంగానికి పరపతి సౌకర్యం కల్పించాలని, ఇతర వర్గాలకు యిచ్చే అప్పులు కూడా రైతాంగానికి సైతం యిప్పించాలని సమావేశం తీర్మానాల్లో విజ్ఞప్తి చేసింది.

ఇళ్ళు, పశువుల నష్టానికి ఆర్థిక సహాయం

ఈనెల 4 వ తేదీ పెనుతుపానువల్ల కృష్ణాజిల్లాలో సప్తాల అందనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.

తుపానుగాలి తీవ్రంగావీచిన ప్రాంతంలో పూరిళ్ళు పశువుల చావిళ్ళు, కొన్ని యిళ్ళు గోడలు మాత్రం మిగిలిపోయాయి.

పశువుల చావిళ్ళు పడిపోయి చూరాలు, నిట్టాళ్ళనడి పశువులు అరవడంతో కట్టి చేసినతాళ్ళు తెగకోసి పశువులను బైటకు రోలిపేశారు. అయినా గ్రామానికి ఒకటి, రెండు పశువులు, మేకలు, గొర్రెలు మృత్యు వాతపడ్డాయి. రోడ్డు ప్రక్క చిన్న చిన్న బడ్డీలు, పాకలు మాత్రం మాలిపోయాయి. ఇక పంటల నష్టం వివరీతంగా వుంది.

కనుక రెవిన్యూఅధికారులు వెంటనే నష్టపోయిన ప్రాంతాలను, ముఖ్యంగా హరిజనవాడలకు పేదలు నివసించే ప్రాంతాలకు వెళ్ళి తనిఖీచేసి వెంటనే ఆర్థిక సహాయము చేయాల్సిందిగా కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కొడుమూరు దేవసుందరరావు ఒక ప్రకటనలో కోరారు.

కంకిపాడు సమితిలో నష్టాలు; మంత్రికి మెమొరాండం

కంకిపాడు పంచాయతీసమితిప్రాంతంలో ఈ నెల 4 వ తేదీ తుపానువల్ల జరిగిన పంటలు, భవనాల నష్టాలు వివరిస్తూ సంపూర్ణంగా పరిస్థితిని పరిశీలించి బాధితులకు తగిన సహాయం చేయాల్సిందిగా కోరుతూ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడుకు ఒక మెమొరాండం యిచ్చారు.

ఈ తుపానువల్ల పేద జనానికి పెద్ద నష్టం జరిగిందని, ఈ ప్రాంతంలో అక్కున్న 13 వేల ఎకరాల్లో రు. 45 లక్షలు, సుమారు 16 వేల ఎకరాల్లో రు. 90 లక్షలు, యితర అధికోత్పత్తి వంగడాలు 12 వేల ఎకరాల్లో రు. 33 లక్షలు, చెరకు 6500 ఎకరాల్లో రు. 52 లక్షలు యింకా ప్రత్తి, పొగాకు, కూరగాయలు వగైరా అన్నీ కలిపి రు. 2 కోట్ల 87 లక్షల నష్టం జరిగింది. అంతేగాక యీ ప్రాంతంలో 22 ప్రాథమిక వాళ్ళలాంటి భవనాలు దెబ్బతిని రు. 1 కోటి నష్టం సంభవించిందని, ప్రభుత్వం నిర్మించిన రెండు హరిజన కాలనీలో ఇళ్ళు దెబ్బతిని రు. 20 వేల నష్టం దాకా జరిగిందని. అలాగే సమితిలోట్లు దెబ్బతిని రు. 2 లక్షల నష్టం జరిగిందని మొత్తం రు. 3 కోట్ల నష్టం అంచనా వేయబడిందని వారు ఆ మెమొరాండంలో వివరించారు.

తక్షణ రెమిషన్ యివ్వాలి, 50 శాతం సబ్సిడీతో ఎరువులు యివ్వాలని అవసరమైన వారికి ఋణ సౌకర్యం కలిగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

దెబ్బతిన్న పాఠశాలలకు నిధుల మంజూరుకై వినతి

తుపానువల్ల జిల్లాలో పలు పాఠశాలల భవనాలు కూలిపోవటం మరికొన్ని నష్టపోవటం జరిగినందున వాటి పునర్నిర్మాణానికై అదనపు గ్రాంట్లు మంజూరు చేయాల్సిందిగా ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. నాగలింగం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే తుపానువల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు పడ్డీరేటు చెరుకుపై ఒకనెల వేతనం మంజూరు చేయాలని అందుకై తగిన ఉత్తర్వులు జారీ చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్. టి. సి. కార్మికులకు సాయం

మచిలీపట్నంలో తుపానువల్ల యిళ్ళు కోల్పోయిన ఆర్. టి. సి. కార్మికులకు కృష్ణాడిపో మేనేజరు శ్రీ యస్. వెంకట నారాయణ ఆధ్వర్యంలో రు. 10 వేలదాకా ఆర్థికాలక సహాయం అందజేశారు.

మచిలీపట్నం డిస్ట్రిక్ట్ మేనేజరు శ్రీ టి. కృష్ణారావు, చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. ఆనకిరామయ్య, మెకానిక్ పోరమన్ శ్రీ టి. రామమూర్తి స్వయంగా యిళ్ళను పరీక్షించి యీ సహాయం అందించారు.

గిద్దలూరు తాలూకా రైతుసంఘం విజ్ఞప్తి

ప్రకాశంజిల్లా గిద్దలూరు తాలూకాలో గత సంవత్సరం అతివృష్టి వల్లయీ సంవత్సరం అనావృష్టివల్లపండలుపోయినందునకు స్తురెమిషన్ ప్రకటించి, సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలని కూడా యీ నెల 10 వ తేదీన గిద్దలూరులో జరిగిన తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం ప్రభుత్వానికి ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది. 100 మంది హాజరైన యీ సమావేశానికి సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్య అధ్యక్షత వహించారు. శ్రీరుద్రపాలెం జనసయ్య జిల్లాలోని పరిస్థితిని, జిల్లాసంఘ నిర్ణయాలను వివరించారు. కార్యకర్తలు తమ తమ గ్రామాలలోని పరిస

ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, వేదికపై నరుసగా ఎడమ నుండి శ్రీ యుతులు హావిలాల గోపాలకృష్ణయ్య, సి. దాస్, చేబ్రోలు హనుమయ్య, ఆర్. దశరథ రామిరెడ్డి, ఆర్. ప్రభాకరరావు, సి. నరసింగరావు, అనంత.

పెకింగ్‌లో భూకంపం

మావో సమాధి నిర్మాణానికి అంతరాయం

పెకింగ్, నవంబరు 16

మావో సమాధి నిర్మాణానికి నిన్నటేలాది కార్మికులు తీన్ అమీన్ స్క్వేర్ చేరుకొని ఒక గంటపాటు మమ్మురంగా నిర్మాణ కార్యక్రమం కొనసాగించిన అనంతరం పెద్ద భూకంపం వచ్చింది.

20 సెకండ్లపాటు భూమి కంపించడంలో యిళ్ళనాని ప్రజలంతా బజార్లలోకి వచ్చారు.

ఈ భూప్రకంపన కేంద్రం టాంగ్‌షాన్ పారిశ్రామిక పట్టణ సమీపంలో వున్నట్లు అధికార యంత్రంగా ప్రకటించబడింది.

గత జులైలో టాంగ్‌షాన్‌లో లక్షకుంది ప్రాణాలను బలిగొన్న భూకంపం లేగి గత రాత్రి సంభవించిందని దీని ప్రభావం పెకింగ్‌లోనూ, ఉత్తర చైనాలోని విశాల ప్రాంతంలో తీవ్రంగా వుందని వెను వెంటనే చేయబడిన అధికార ప్రకటన తెలియ చేస్తున్నది.

నష్టం వివరాలు మాత్రం ఏమ్ప్రకటించ లేదు.

మావో సమాధి నిర్మాణానికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమం ముందుగా ప్రకటించబడలేదు.

తీన్‌అమీన్ స్క్వేర్‌లో రెండు మీటర్ల ఎత్తు కర్రలో కంచె నిర్మించారు. ఆ ప్రాంతంలోని చెట్లను, విద్యుత్ స్తంభాలను గ్రేస్లలో పెకలించి వేశారు.

మృతవీరుల స్మారక చిహ్నం వెనుక స్క్వేర్ దక్షిణ చివరన "స్మారక మండపం" నిర్మిస్తారని ఆ తరువాత వాళ్ళాశ్చర్య విలేకరులు తెలియపర్చింది.

మావో భార్య చియాంగ్‌చింగ్ వ్యతిరేకించినప్పటికి గత సెప్టెంబరు 9 న మరణించిన మావో భౌతికకాయాన్ని పరిరక్షిస్తామని అర్జోలు 8 న చైనా ప్రకటించింది. కాని ఈ రోజు పరిణ సమాధిని ఎక్కడ నిర్మిస్తారో తెలియాలేదు.

వైద్యి చేయబడిన చియాంగ్‌చింగ్, మావో ముగ్గురు అతివాదులు మావో భౌతికకాయాన్ని పరిరక్షించడాన్ని వ్యతిరేకించారని వార్త పోస్టర్లు తెలియచేశాయి.

"దుష్టవర్తుయాన్నిళ్ళు" అంటిమ్తూ సమాధి నిర్మాణ ప్రదేశంలో అధికార పోస్టర్లు వెలిశాయి.

సాహిత్య వారోత్సవంలో రు.1,11,826 ల అమ్మకం

రాష్ట్ర సమితి ఆదేశానుసారంగా నవంబరు 1 నుండి ప్రారంభించి 15 వ తేదీలో ముగించిన యీ కార్యక్రమంలో సమధికోత్సాహంతో వార్లొని సాహిత్యాన్ని దాదాపుగా వివిధ రూపాలలో అమ్మి తమ కర్తవ్యాన్ని నిర్వహించిన జిల్లా, తాలూకా, పట్టణ, గ్రామ, వార్డు పార్టీ కమిటీలకు, పార్టీ సభ్యులకు అభినందనలు అర్పించుచున్నాం.

విజయవాడ పట్టణంలో 4.7.19 వార్డులు. విద్యార్థి ఫెడరేషన్ తరపున కామ్రేడ్ కె.సుబ్బరాజు, గుంటూరుజిల్లా కొల్లూరునుండి కామ్రేడ్ ఎస్.ఎ. యస్. నారాయణ, వరంగల్‌జిల్లా సుల్తాంపేట తాలూకానుండి కామ్రేడ్ కంది మల్లారెడ్డి, తూ॥గోదావరిజిల్లా గొల్లప్రోలునుండి కామ్రేడ్ మొగలి సూర్యారావు, రాజమండ్రి పట్టణంలో కామ్రేడ్ ఆళపు పోలయ్యగార్లు చివరి రోజుల్లో కదిలి, ఉద్యమానికి తోడ్పడినందుకు అభినందనలు.

అమ్మకం వివరాలు

విజయవాడ బ్రాంచి	రు. 66,304-10
రాజమండ్రి సెంటరు	28,258-04
హైదరాబాద్ బ్రాంచి	5,652-77
తిరుపతి బ్రాంచి	6,052-12
వరంగల్ సెంటరు	2,908-65
అనంతపూర్ బ్రాంచి	2,650-40
మొత్తం —	1,11,826-08

ఇంకా అన్ని బ్రాంచీలు, సెంటర్లనుండి రావలసిన రిపోర్టులు, బిల్లులు రావలసి వున్నవి. అవి రాగానే, హెచ్చు అమ్మకాలు చేసిన జిల్లా, తాలూకా, పట్టణ, గ్రామ, వ్యక్తుల వివరాలు త్వరలో ప్రకటించబడును.

వివరములతో,

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్
విజయవాడ-4.

రెండేళ్లలో మొత్తం బస్సు రూట్లు జాతీయం

— ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

హైదరాబాదు, నవంబరు 16

వచ్చే రెండుసంవత్సరాల్లో అన్నిజిల్లాల్లో అన్ని బస్సు రూట్లు జాతీయకరణ పూర్తి అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇక్కడ గౌలిగూడ బస్ స్టాండ్‌లో నిన్న ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ ద్విదశ వార్షికోత్సవాల సందర్భంగా ఈ సభ ఏర్పాటు చేశారు.

సభకు రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ పి. నరసింగరావు అధ్యక్షత వహించారు.

రైల్వేలలో మాదిరిగానే రోడ్డు రవాణా సంస్థరంగా ప్రయాణీకుల సౌకర్యాల కల్పన, ఇబ్బందుల నివారణకు సూచనలు చేసే నిమిత్తం అధికారులకే డివిజనల్ స్థాయిలో సలహా సంఘాలు ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఆర్.టి.సి.కి వచ్చే లాభాల్లో ప్రతి రూపాయి, ప్రయాణీకుల సౌకర్యాలకు, సిబ్బంది సంక్షేమానికి ఖర్చు చేయబడుతుందని చెప్పారు. ఆర్. టి. సి. వికేంద్రీకరణ చెయ్యవలసిన అవసరం వుందని శ్రీ వెంగళరావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన మొదటి 17 సంవత్సరాల్లోకంటె గత 3 సంవత్సరాల్లోనే బస్సులసంఖ్య 11 శాతం పెరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య చెప్పారు.

బదవ పంచవర్ష ప్రణాళిక చివరకు సంస్థలో సిబ్బంది సంఖ్య 65 వేలకు పెరుగుతుందని, 28 లక్షల మంది ప్రయాణీకులను రోజుకు తీసుకువెళ్లే స్థితి ఏర్పడుతుందని అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని శ్రీ హనుమయ్య వివరించారు.

ప్రయాణీకులకు రోడ్డు రవాణా సంస్థ నిశ్చింతా గృహాలు నిర్మించాలని శాసనసభ స్పీకర్ శ్రీ దేవులపల్లి దశరథరామిరెడ్డి అన్నారు. ఈ సంస్థ సాధించిన ప్రగతిని అభినందిస్తూ అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రసంగించారు. రోజుకు ఒక కొత్త బస్సు ప్రవేశపెడుతున్నట్లు సంస్థ అధ్యక్షులు శ్రీ నరసింగరాజు చెప్పారు. బస్సు స్థాయిలలోపాటు దుకాణాల సముదాయానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.

కడపలో ప్రాంతీయవర్క్‌షాపు నిర్మాణం పూర్తి అయిందని, కరీంనగర్‌లో స్థలసేకరణ జరిగిందని చెప్పారు.

ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ శ్రీఆర్. ప్రభాకరరావు స్వాగతం చెబుతూ రెండు నెలల్లో ఉద్యమాల్లో రాష్ట్ర సమైక్యత పరిరక్షణకు ఈసంస్థ నిర్వహించిన పాత్రను వివరించారు. ఈ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం. వి. అనంతం వందన సమర్పణ చేశారు. ఆర్. టి. సి. ప్రధాన కార్యాలయంనుండి గౌలిగూడకు ఊరేగింపు జరిపారు.

డి. ఎం. కె. నిషేధానికి డిమాండ్

మద్రాసు, నవంబరు 16

డి. ఎం. కె. యింకా దేశ వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లయితే ఆ పార్టీని నిషేధించాలని మొన్న ఇక్కడజరిగిన తమిళనాడు కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అనేక మంది వక్తలు డిమాండు చేశారు.

44 వ రాజ్యాంగ సవరణ బిల్లును అత్యంత ఉత్సాహంతో ఆహ్వానిస్తూ శ్రీ తంబియ్ రామమూర్తి ఒక ప్రతిపాదన చేశారు.

ఈ బిల్లులో ప్రత్యేకించి దేశ వ్యతిరేక కార్యకలాపాల అంశం ఇతర రాష్ట్రాలకంటే తమిళనాడుకు చాలా బాగా సరిపోతుందని ఆయన అన్నారు.

డి. ఎం. కె. పార్టీ ప్రభుత్వం నుండి కొలగించినతర్వాత దేశవ్యతిరేకకార్యకలాపాలను ఉధృతం చేసిందని శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

దేశ సమగ్రతకు, సమైక్యతకు ప్రయోజనాలదృష్ట్యా అవసరమనుకుంటే కేంద్ర ప్రభుత్వం డి. ఎం. కె. ను నిషేధించాలని ఆయన కోరారు.

ఇటీవల డి. ఎం.కె. నాయకుల వ్రాతలు మాటలు జాతీయ వ్యతిరేకంగా వున్నాయని, అవి అలాగే కొనసాగినట్లయితే అల్లకల్లోలం అవుతుందని ఆయన అన్నారు.

ప్రతిపాదనను శ్రీ టి. తంగల్వరాయన్ సమర్థిస్తూ, రాజ్యాంగసవరణలు దేశంలో జరిగే జాతి వ్యతిరేక శక్తులను సులభంగా గుర్తించేందుకు సహాయపడుతుందని చెప్పారు.

జాతీయ సమైక్యత సమగ్రత యోజన డి. ఎం. కె. ఇంకా పరిమితులు కలిగి వుందని కేంద్ర మాజీమంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ అన్నారు.

సహకార సంస్థలో ప్రతి రెండేండ్లకు నూతన ఆఫీసు బేరర్లు: శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 16

ప్రతి రెండు సంవత్సరాలకు సహకార సంస్థల ఆఫీసు బేరర్లను నూతనంగా ఎన్నుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచించారు.

రెండు సంవత్సరాల అనంతరం సహకార సంస్థల ఆఫీసు బేరర్ల నిర్బంధ పదవీ విరమణ చేసే విధానం అనేక రాష్ట్రాల్లో వాడుకలో వుందని, నిన్న ఇక్కడ సహకార వారోత్సవాలను ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలిపారు. అయితే మహారాష్ట్రలో దానికి పూర్తి వ్యతిరేకంగా వుందన్నారు. బలహీనవర్గాలవారు సహకార సంస్థల ద్వారా పరస్పరం సహాయం చేసుకోవాలని, ఆ విధంగా పున్నట్లయితే గరిష్ట స్థాయిలో ఉపయోగంవుందని ఆయన చెప్పారు.

సహకారవారోత్సవాన్ని సహకారసంస్థల్లో వున్న లోపాలను సరిదిద్ద కొనేందుకు ఉపయోగించుకోవాలని, ఆవిధంగా సాంఘిక ఆర్థిక మార్పులకు దోహదపడాలని మంత్రి చెప్పారు.

దేశంలో వివిధ ప్రదేశాల్లో 23వ జాతీయ స్థాయి సహకార వారోత్సవాలు జరిగాయి.

భోపాల్‌లో

ప్రజలను పేదరికంనుండి, దోపిడీనుండి తప్పించేందుకు చెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు సహకార సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించాలని కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఏం మెహాలా నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడ సహకార సంస్థ ప్రదర్శనను అయన ప్రారంభోత్సవం చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ కన్న కలలు పూర్తి చెయ్యాలన్నారు. దేశంలో సహకార ఉద్యమం స్వేచ్ఛయుతమైంది కాదు. దాని అవసరం వుంది అన్న నెహ్రూ మాటలను శ్రీ మెహాలా ఈ సందర్భంగా పునరుంచారు.

కోహీమాలో

నాగాలాండ్‌లో బహిరంగ సభల ద్వారాను, వివిధ కార్యక్రమాల ద్వారా 23 జాతీయ స్థాయి సహకార వారోత్సవాలు జరిగాయి.

నిన్న ఇక్కడ రాష్ట్ర సహకార సంస్థ రిజిస్ట్రారు శ్రీ ఎన్. జి. లాయా సహకార పతాకాన్ని ఆవిష్కరించారు.

బీహార్‌లో

బీహార్‌లో సహకార వారోత్సవాలు వివిధ ప్రదేశాల్లోజరిగాయి. పాట్నాలో రాష్ట్రముఖ్యమంత్రి డా. జగన్నాథమిశ్రా ఈ వారోత్సవాలను ప్రారంభించారు.

సాంఘిక ఆర్థిక మార్పులకు సహకార సంస్థలు పరికరాల్లాగా పని చెయ్యాలని అన్నారు.

ప్రస్తుత రబీసీజన్‌లో గ్రామీణ ప్రజలు రు. 20 కోట్ల రుణాలను మంజూరు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.

పశ్చిమ బెంగాల్ సహకారశాఖ మంత్రి డాక్టర్ జైనుల్ అబిదీన్ సహకార వారోత్సవాలను ప్రారంభిస్తూ అన్ని వర్గాల ప్రజలు సహకార ఉద్యమం జయప్రదం కావడానికి తోడ్పడాలని అన్నారు.

పోలీసు అకాడమీ ప్రదర్శనలో రాష్ట్రపతి వందన స్వీకారం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 16

ఈ నెల 23 న సర్దార్ వల్లభాయిపటేల్ జాతీయ పోలీసు అకాడమీ బి. పి. యస్. ప్రొబేషనర్లకు 28 వ ద్యాస్ శిక్షణ కోర్సు ముగింపు సందర్భంగా నిర్వహించే ప్రదర్శనలో రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి అతిథి అహ్మద్ వందనం స్వీకరిస్తారు.

ఈ అకాడమీ ఏర్పడిన 28 సంవత్సరాలలో రాష్ట్రపతి పై ప్రదర్శనలో వందనం స్వీకరించడం రుదే ప్రథమం.

అకాడమీ నుండి బయటికి వెళుతున్న 77 మంది ప్రొబేషనర్లలో కేరళకు చెందిన ఒక మహిళ కుమారి జడూహాన్, 4గురు అస్సాంలు, ఇద్దరు భూటాన్ లు, ఒక నేపాలీ వున్నారు.

28 వ అకాడమీ వారోత్సవం ఈ నెల 18 నుండి ప్రారంభమై పై ప్రదర్శనలో అంతమవుతుందని అకాడమీ డైరెక్టర్ శ్రీ యస్. యం. దయాన్ నిన్న పత్రికల వారికి తెలిపారు.

పోలీసు శిక్షణపై గోరే కమిటీ సిఫార్సుల అనుగుణంగా, ప్రస్తుత సామాజిక నిర్బంధాలను, మారుతున్న ధోరణులను దృష్టిలో వుంచుతూ ప్రొబేషనర్లకు సంబంధించిన మొత్తం శిక్షణా కోర్సును పునర్వ్యవస్థీకరించడం జరిగిందని ఆయన అన్నారు.

వచ్చే నెలలో "పోలీసు శాఖలో మానవ వనరుల గరిష్ట వినియోగం" అన్న అంశంపై 6 రోజుల జాతీయ సదస్సు జరుగుతుంది. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌కాలేజ్ సహకారంతో జరిగే ఈ సదస్సును కేంద్ర హోం శాఖ కార్యదర్శి శ్రీ యస్. యస్. ఖురానా డిసెంబర్ 13 న ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

మరుసటి రోజున కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రధాన ప్రసంగం చేస్తారు.

నీటి అవిరి అదుపు

ఇందిరా సరస్సులో ప్రయోగం

పూణా, నవంబరు 16

రిజర్వాయర్లలో నీటి అవిరిని అదుపు చేసేందుకు చేసిన ప్రత్యేకమైన ప్రయోగం చేయబడుతున్నది. కొయ్న సమీపంలోని ఇందిరా సరస్సులో జవహర్‌లాల్ జన్మదినం రోజున ఈ ప్రయోగం ప్రారంభించబడింది.

వారీయ రసాయనాల ప్రయోగ ఫలితం చెందిన శాస్త్రవేత్తలు జరిపే ప్రయోగంద్వారా అవిరికుండి 30 శాతం నీరును పొదుపు చేయవచ్చునని భావించబడుతున్నది.

ఈ కార్యక్రమంలో నీటిపై ఏర్పడే అణువు రసాయనాన్ని పొరగా నల్లుతారు. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్, బారంగాబాదు, నందర్ పూర్ జిల్లాలోని నాలుగు చెరువులకు కూడా ఈ ప్రయోగం విస్తరింప చేస్తారు.

పంటల తెగుళ్ళు గుర్తించుటకై రెండేళ్ళలో ఉపగ్రహప్రయోగం

శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్ర అధికారి వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

నెల్లూరు, నవంబర్ 16

పంటలకువచ్చే తెగుళ్ళను, సహజ వనరులను గుర్తించేందుకుగాను 1978 లో భారత దేశం మరో ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నదని శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్ర ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వై. జి. రావు తెలియచేశారు.

విజ్ఞాన, సాంకేతికశాస్త్రరంగాలలోను, అణుశక్తి అధ్యయనంలోను ఇటీవల అనేక విజయాలను సాధించడం జరిగిందన్నారు. అర్యభట్ట ప్రయోగంలో భారతదేశం అంతర్జాతీయ స్థాయి సందర్శనన్నదన్నారు.

"శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం"అన్న అంశంపై నెల్లూరు లైబ్రరీ అసోసియేషన్ నెహ్రూ జన్మదిన ఉత్సవసందర్భంగా ఏర్పాటుచేసినసమావేశంలో డాక్టర్ రావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సభకు మాచేమంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి హరిశ్చంద్రరెడ్డి అతిథులకు స్వాగతం చెబుతూ జాతీయ గ్రంథాలయ ఉత్సవాలలో భాగంగా నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ రజతోత్సవాలను జరుపుకొంటున్నదన్నారు.

గ్రాంథికాలయ అణుశక్తి పరిశోధనసంస్థకు చెందిన డా॥ అన్వర్ హుసేన్ ఎగ్జిబిషన్‌లోని వివిధఅంశాలను వివరించారు. ఇటీవలకాలంలో అణుశక్తి పరిశోధన రంగంలో సాధించిన విజయాలను చూసేందుకు ఎగ్జిబిషన్‌ను చూడవలసిందిగా ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతపురం పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌కు చెందిన డాక్టర్ క్రిష్ణారావు హాజరైతూ జాతీయ పరిశోధన సంస్థలలో సాధించిన ఫలితాలు దేశంలో వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధిపై కలుగచేసిన ప్రభావాన్ని వివరించారు. తీర్మానం

ప్రముఖ న్యాయవాది శ్రీ వి. వి. రమణారెడ్డి తమ ప్రసంగంలో రాజ్యాంగ సవరణల పరిధిని వివరిస్తూ రోగ నిరోధక శక్తి సాధనకు తగినవనరులు లోపించగలవన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధి సాధనకు సమతూకంగా యీసవరణలుండవలసి వస్తుందన్నారు.

ఈ సందర్భంగానే ఏర్పాటుచేసిన పుస్తకప్రదర్శనను హుజీ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభిస్తూ దేశంలో విద్యా శాస్త్ర అభివృద్ధిని దూరదృష్టితో జవహర్‌లాల్ నెహ్రూ చేసిన కృషికి నివాళి అర్పించారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ యస్. సి. ద్వివేది ఈ కార్యక్రమాలలో అతిథిగా పాల్గొన్నారు. గ్రంథాలయసంస్థ కార్యదర్శి శ్రీ ఎ. రామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీ రాంపం పురుషోత్తమరెడ్డి సభకు అధ్యక్షుడు వచించగా శ్రీయుతులు బండి రమణారెడ్డి, పుట్ట బలరామిరెడ్డిలు ప్రసంగించారు. పూలబలాలను శ్రీ హరిశ్చంద్ర రెడ్డి మిత్రులందరు సందర్శించారు.

సేవాదళం అధికార్ల శిక్షణా శిబిరం ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 16

నవంబరు జులపాటు జరిగే సేవాదళ అధికార్ల శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ తాడేపల్లి మునయ్య గత శుక్రవారం ప్రారంభించారు. అన్ని జిల్లాలనుండి 65 మంది అధికార్లు ఇందులో పాల్గొన్నారు.

నిస్వార్థసేవ, క్రమశిక్షణ మొదలైన సేవాదళ కార్యక్రమంలో ప్రాథమిక సూత్రాలలో వాటిని సేవాదళ అధికార్లు అమలు చేస్తూ ప్రజలకు సేవ చెయ్యాలని శ్రీ మునయ్య కోరారు.

శిక్షణ ముగిసిన అనంతరం ఈ అధికార్లు వారివారి ప్రదేశాలకు వెళ్ళి సేవాదళ సభ్యులకు సహాయపడతారు.

కర్నూలులో మెడికేషన్ ప్రాంతీయసంపదీ కేంద్రాన్ని చిత్రంలో (హైదరాబాదు) ముఖ్యమంత్రి ప్రారంభించిన దృశ్యం. ఇందులో మంత్రులు సర్వశ్రీ సూర్యనారాయణరాజు, శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ పి. సత్యారెడ్డి మెడికేషన్ సర్వీస్. ఆర్.డి.శ్రీ శ్రీ యస్. ఎ. జనార్దనరావులను మరా చూడవచ్చు.

ప్రకాశంజిల్లాలో రైతుల శిక్షణా పర్యటన ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, నవంబరు 13

రాష్ట్రావతరణ వజ్రోత్సవాల సందర్భంగా ప్రకాశంజిల్లా నుండి ఎంపిక చేసిన 40 మంది రైతులను ఏర్పాటు చేసిన శిక్షణా సంబంధమైన పర్యటనకు జిల్లా కలెక్టర్ శ్రీ కె.స్వామినాథన్ ప్రారంభోత్సవంచేశారు. ఈ రైతులు వివిధ వ్యవసాయ సంబంధమైన ప్రాంతాలలో పర్యటిస్తారు.

ఈ పర్యటన వ్యవసాయశాఖ అధ్వర్యాన నిర్వహింపబడుతోంది. ఇంకొల్లు, బపట్లపేట, బాపట్ల తదితర ప్రాంతాలలో వీరు పర్యటిస్తారు.

పట్టాల పంపిణీ

దర్శి, కరవది గ్రామాలకు చెందిన 50 మంది ఈ నెల 10 వ తేదీన కరవదిలో ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ శిబిరంలో శస్త్రచికిత్సలు చేయించుకున్నందున ఒంగోలు సహశీలదారు శ్రీ టి. రాజేశ్వరి వారికి భూమి పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బి. డి. వో శ్రీ వి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ జిల్లాను పిరియాలో ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ శిబిరాల్లో 330 అపరేషన్లు నిర్వహించబడ్డాయని పేర్కొన్నారు.

శ్రీ వై. సత్యనారాయణ పంపిణీ సమర్పణ చేశారు.

తిరుపతిపురంలో వంతెనకు కలెక్టర్ శంకుస్థాపన

అత్తిలి, నవంబరు 13

పశ్చిమ గోదావరిజిల్లా అత్తిలికి సమీపంలోని తిరుపతిపురం గ్రామంలో మైనర్ ఇరిగేషన్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన వంతెనకు జిల్లాకలెక్టర్ శ్రీ జి. కె. రెడ్డి శంకుస్థాపన చేశారు.

అనంతరం గ్రామంలో రు. 17 వేల ఖర్చుతో నిర్మించిన ఉచిత కేంద్ర మునిసయ్య స్మారక పశువైద్యశాలను కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ మహిళా మండలి భవనంలో ఏర్పాటు చేసిన అల్లిక, అలంకరణ వస్తువుల ప్రదర్శనను సందర్శించారు.

ఈ సందర్భంగా జరిగినసభకు శ్రీ నిడదవోలు వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీ ఇంటె సుబ్బారావు, శ్రీ అల్లూరి రామమూర్తి, శ్రీ అల్లా వెంకట్రామయ్యలు ప్రసంగించారు.

(8 వ కాలం తరువాయి)

ప్రసాద్, హుజీ శాసన సభ్యులు శ్రీ ఆనం వీరాంజనేయులు, హుజీ హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ పండిత సరేంద్రదేవ్ స్మృతికి రాష్ట్ర శాసన సభ నివాళి అర్పించింది.

వారివల్ల గౌరవ మర్యాదకంగా సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం సభకు స్పీకర్ అరగంటపాటు వాయిదా చేశారు.

శ్రీ నీలాంబరరావు లలితాబాదుజిల్లా అర్నెట్టిపేటనుండి వరదసంవత్సరాలుగా శాసనసభ సభ్యులు. గుండెపోటువల్ల మాతా స్మరణం చెందారు. గత కొద్ది రోజులకు పూర్వమే దుంపగలు కొందరు అతను యిద్దరు కుమారులను హత్య చేశారు.

సభలో ప్రసంగించిన పలువురు సభ్యులు ఈ హత్యలకు గల కారణాలను సమగ్రంగా పరిశీలించి జరిపించాలని కోరారు.

సంతాప తీర్మానాలను ముఖ్య మంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రవేశ పెట్టారు.

శ్రీయుతులు శ్రీకృష్ణ, చీపిరి పరుసరామయ్య, రింగదాసు, శ్రీనివాసులురెడ్డి, సి. వి. కె. రావు, శ్రీమతి ఈశ్వరీబాయి, జనార్దనరెడ్డి, జె. దామోదరరావు, మంత్రి కె. ఎ. కేశవులు, ఎం. అర్. లక్ష్మారావు, మంత్రి ఎం. వి. కృష్ణారావు, శ్రీ బసిరెడ్డి, కె. సోమేశ్వరరావు, సుమిత్రాదేవి, శాంతాబాయి, ఎడ్లం చెన్నయ్య, లిపి మల్లయ్య, బాగారెడ్డి తదితరులు ప్రసంగించారు.

న్యూఢిల్లీ, నవంబర్ 16

లిబియా అధ్యక్షుడు కర్నల్ ముఅమ్మర్ ఖడాఫీ ఫియోర్ నేడు తన నియామక పత్రాలను నిన్న రాష్ట్రపతికి సమర్పించారు.

శ్రీ శ్రీ కృష్ణ

[1వ పేజీ తరువాయి]

ధరప్రదాతంత్ర వ్యతిరేకశక్తుల ఎత్తుగడలను వ్యతిరేకంగా, అభివృద్ధిరాముక కాంగ్రెస్ వాదులు, ప్రజాతంత్రశక్తులు, కమ్యూనిస్టు పార్టీ జోక్యంకావాలని శ్రీ శ్రీకృష్ణ విజ్ఞప్తి చేశాడు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీఎ.చుదన్‌మోహన్ ప్రసంగిస్తూ ఈ రాజ్యాంగ సవరణలు ప్రజల అభిమతాన్ని ప్రతిబింబిస్తాయని సమర్థించారు.

శ్రీ పడిపూడి ప్రభాకరరావు (కాం) సవరణలను సమర్థించారు.

సెక్యులరిజాన్ని ఆదర్శంగా తీసుకున్న వప్పటికి ప్రభుత్వం పతతత్వ సంస్థలను నిషేధించలేదని రిపబ్లిక్ పార్టీ సభ్యురాలు శ్రీమతి జె.తేజేశ్వరీబాయి చెప్పారు.

శ్రీ నాగిరెడ్డి ఉపన్యసిస్తూ, ప్రభుత్వం తీసుకుపోదల్చిన రాజ్యాంగ సవరణలు చిత్ర వాస్తవమైనవిగా వర్ణించారు. ప్రధాని శ్రీమతి గాంధీని యిందుకై అభినందించారు.

ఎ. పి. పి. డి. నాయకులు శ్రీ రీకటి పరశురామనాయుడు ప్రసంగిస్తూ, పార్లమెంటుఅధికారాలకు హద్దులుండాలనిచెప్పారు.

ప్రాథమిక హక్కులను మార్చడానికి వీలులేదని "స్థైర్యత"గా అరికే అస్తిహక్కు వుండాలని తెలియచేశారు. ఎన్నికలను త్వరగా నిర్వహించాలని కోరారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎ. కోటయ్య సవరణలను బలపరుస్తూ ప్రసంగించారు.

శ్రీ దామోదరరావు మాట్లాడుతూ జాతి వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించడం దుస్థ ప్రజాహక్కులను దెబ్బతగిలే అవకాశం ఏర్పడిందని వ్యక్తంచేశారు. ఎన్నికలను త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ అనంత వెంకటరెడ్డి (కాం): సవరణలు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడగలవన్నారు. దీనికి రెఫరెండం పెట్టడం సాధ్యంకాని నిషేధమని తెలిపారు.

శ్రీ జనార్దనరెడ్డి సవరణలను వ్యతిరేకించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడుతూ రాజ్యాంగ పట్టాన్ని మేధావులే తయారుచేసి వుండవచ్చు. ప్రపంచంలో, దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. అందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చడానికి వీలులేదనడం హాస్యాస్పదమని అన్నారు.

కోర్టుల తీర్పులు సంపన్న వర్గాలకు అనుకూలంగా వుంటున్నాయి. ప్రోత్సాహకాలు హక్కులు పేదలకు బలహీన వర్గాలు అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధం కల్గిస్తున్నాయి.

కోర్టుల తీర్పులకు తలవొంచాలంగా ముఖ్యమైన నిబంధనల తీర్పు ప్రస్తావించారు.

ప్రముఖులకైతే శ్రమ పుంజేయ అన్ని హక్కులను రద్దుచేయాలని శ్రీ నాగిరెడ్డి కోరారు. అలాగే సూర్యుని అమలుపరచ రాజ్యాంగాన్ని ఇలా విస్తరించాల్సి వుంటుందన్నారు.

విస్తృతమైన ప్రజాభిప్రాయం వార్తల మేరకు వున్నవారు సవరణలకు రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు అవసరమని శ్రీ నాగిరెడ్డి చెప్పారు.

కొత్త ఈ సవరణలను 1976లోనే తీసుకురావాల్సివస్తున్నారు. వాటిని యింతకుముందు కాంగ్రెసుపార్టీ వాయిదా వేసిందన్నారు.

శ్రీ నాగిరెడ్డి ప్రసంగానంతరం సభ సాయంత్రానికి వాయిదా పడింది.

వెంకట్రామరెడ్డి, విశ్వనాథ ప్రభృతుల మృతికి సంతాపం

శాసన మండలిలో

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 16

మంత్రి, శాసన మండలి సభ్యులు వెంకట్రామరెడ్డి, అష్టావధాని, మాజీ శాసనమండలి సభ్యులు విశ్వనాథ సత్యనారాయణ, మాజీ మంత్రి శివలింగప్రసాద్, మాజీ సభ్యులు మాల కొండారెడ్డి మృతికి నేడు శాసన మండలి ప్రగాఢ సంతాపాన్నిప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటించింది.

ఈ తీర్మానాలను సభా నా

రేడియో

గురువారం నవంబరు 18
శక 1898 కార్తీక 27

హైదరాబాదు-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.10 భక్తిరంజని; 6.45 పాలం పనులు, 6.55 వ్యాఖ్య; 7.15 మన్యసీమ; 7.30 చిత్రమీమ; 8.30 క్విజ్ సంగీతం; 9.00 వాతావరణ సమాచార, ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలు; 12.05 ప్రాథమిక పాఠశాలలు; 12.20 హిందీ పాఠం; 1.00 చిత్రమీమ; 1.30 గ్రామీణుల 2.10 ఉన్నత పాఠశాలలు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంస్కృత పరిచయం; 5.45 సంగీత సుధ - జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం గానం; 7.45 రుతులు పరిచయం; 8.00 నాటికి కలలున్న చిన్న చెరం - నాటిక రచన: టి. లలిత. జి. కె. మీనన్; 8.15 సంగీత సుధ - ఎస్. బాలసుబ్రహ్మణ్యం గానం; 8.45 బాలసభ అమీర; 9.30 క్రీడాస్థల కిరోసిరం - బాక్సింగ్, రగ్బీ, బ్యాడ్మింటన్; 9.45 తెలుగు పాఠం; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార వివరాలు, చేతి భక్తిగీతం; 6.15 భక్తిరంజని; 6.50 పొలం పనులు, 7.15 లైట్ సంగీతం; 7.30 సంగీత కిరణ (బాలమురళి); 7.45 బర్మా సమస్యపై చర్చ - పరిష్కారం: కొలా సంధ్యారావు; 8.20 సుమధుర గీతాలు వెంకటేశ్వర్లు, మాధురి హైదరాబాద్ సమర్పణం యువరంగం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలు; 12.05 మాధురి వెంకటేశ్వర్లు సారంగపాణి హార్మోనియం - వాయిస్తారు యువరంగం; 12.40 పాఠశాల కార్యక్రమం; 1.00 చిత్రగీతం గానం; 2.10 ఉన్నత పాఠశాలలు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంస్కృత పరిచయం; 5.45 బాలబాలల కార్యక్రమం - గానం; 6.30 చదువు పాఠం; 8.15 పద్య పఠనం; 8.30 పాట్న బాణీ; 8.50 బాల్య బృందం; 9.15 [illegible]; 9.50 గానం [illegible]; 10.30 ప్రసార సమాప్తి.

పిఠాపురం

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం 6.05 భక్తిరంజని, 7.15 అలనాటి పాటల భక్తిగీతాలు; 9.00 ప్రార్థన ప్రసారాలు, సినిమా పాటలు.

ప్రసారము II

12.05 మధుమంజరి, 1.05 నుంచి ఇంటి పాట శిక్షణ - చిలుకు.

(I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

5.45 ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్ - వయలిన్; కార్యక్రమాలు, 6.00 అమ్మాయిలకు 8.00 నాటిక; 8.30 స్వరమేళం; 9.30 క్రీడాస్థల కిరోసిరం - బాక్సింగ్; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం; 6.05 పాట పరిచయాలు, చేతి భక్తిగీతం; 6.15 భక్తిరంజని; 6.50 పొలం పనులు, 7.15 లైట్ సంగీతం; 7.30 సంగీత కిరణ (బాలమురళి); 7.45 బర్మా సమస్యపై చర్చ - పరిష్కారం: కొలా సంధ్యారావు; 8.20 సుమధుర గీతాలు వెంకటేశ్వర్లు, మాధురి హైదరాబాద్ సమర్పణం యువరంగం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలు; 12.05 మాధురి వెంకటేశ్వర్లు సారంగపాణి హార్మోనియం - వాయిస్తారు యువరంగం; 12.40 పాఠశాల కార్యక్రమం; 1.00 చిత్రగీతం గానం; 2.10 ఉన్నత పాఠశాలలు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంస్కృత పరిచయం; 5.45 బాలబాలల కార్యక్రమం - గానం; 6.30 చదువు పాఠం; 8.15 పద్య పఠనం; 8.30 పాట్న బాణీ; 8.50 బాల్య బృందం; 9.15 [illegible]; 9.50 గానం [illegible]; 10.30 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

విజయవాడ, నవంబరు 16

పండుగపాటి అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నిచ్చిన అందించిన 15-11-76 నాటి మార్కెట్ ధరలు (కిలోగ్రాములకు పంచి అమ్మబడినవి, పట్టణాల మధ్యలో)

ధాన్యం

	పరూని-బియ్యపు	
విజయవాడ	106-67	90-00

పప్పులు

విజయవాడ	180-00	170-00

అపరాలు

	కందులు-మినుములు	
విజయవాడ	180-00	237-00
రాజమండ్రి	—	—
గుంటూరు	—	—

	పెసలు	శనగలు
విజయవాడ	146-00	150-00
రాజమండ్రి	—	—
గుంటూరు	—	—

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	700-00
నంద్యాల	312-00	670-00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	—	—
రాజమండ్రి	171-00	144-00

ఫలితాలు

	కమలాలు	నారింజలు
విజయవాడ	420-50	369-00
రాజమండ్రి	355-00	327-00

మిర్చి

	1వ రకం	2వ రకం
విజయవాడ	—	—

ప్రత్తి

	పారం	లిప్టు
కోరా	—	—
పొట్టిపత్తి	—	—

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	—	—

కొబ్బరికాయలు

	(1000) కొబ్బరి	పాతవి
విజయవాడ	850-00	950-00
పాలకొల్లు	850-00	8 0-00

బంగారం-వెండి

బంగారం స్టాండర్డ్ 10 గ్రాములు	561-00
వెండి స్పాట్ (కిలో)	1244-00

మాస్కో మెట్రోలో ఆటోమాటిక్ సౌకర్యం

మాస్కో, నవంబర్ 16

క్రిక్కిరిసిన ప్రయాణీకులతో మంగళవారం మధ్యలో ప్రయాణించే మాస్కో మెట్రో రైలు దానంతట అదే గమ్యం చేరుకోగలదని అగుపిస్తుంది.

దానంతట అదే ఆటోమాటిక్‌గా ఆగి ప్రయాణీకులు ప్రయాణీకులను ఎక్కించడమును తరిగి ప్రయాణాన్ని సాగిస్తుంది. రైలును నడిపేందుకు ఒక వ్యక్తి ఉంటూ ఎప్పుడూ వుండరు.

ముందు, వెనుక వస్తున్న రైళ్ళు సరిగా లు అనుగుణంగా యీ రైలు తన వేగాన్ని సర్దుబాటు చేసుకుంటుంది. మెట్రోలో ప్రయాణం చేసేందుకు నామమాత్రంగా బస్సు కోసమైనా వెళ్లాలి. సరి కొంత మంది ఉపయోగానే ప్రయాణం చేస్తారు.

రష్యా సమయాల్లో మాస్కో మెట్రో రైలు 70 లక్షల మంది ప్రయాణీకులను తమ గమ్యానికి చేరుస్తాయి. అందుకే ఢిల్లీ జనాభా ఒకటిన్నర రెట్లుమంది యీ రైళ్ళలోనే ప్రయాణం చేస్తారు.

పూర్తిగా ఆటోమేటిక్ పద్ధతిలో నడిచే యీ రకం మెట్రో రైళ్ళను త్వరలోనే మరికొన్ని మార్గాలలో ప్రవేశపెడతారు. సంవత్సరానికి ఈ రైలు దాదాపు 20 కోట్ల ప్రయాణీకులను చేరవేస్తుందని ఇక్కడి సమీపంలోచేసిన పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

లండన్, పారిస్, టోక్యో మెట్రోలలో ప్రయాణంచేసే వారికన్నా యీ సంఖ్య చాల ఎక్కువ. మాస్కో మెట్రో శరవేగ అభివృద్ధికి సంబంధించిన వివరాలను పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

మాస్కోనగర పరిధిలో సబ్వేలలో ప్రయాణంచేసే వారిలో 38 శాతం మంది మెట్రోలలోనే తిరుగుతారు. సర్క్యులర్ మార్గంలో ప్రయాణంచేసే రైలుతో కలుపుకుని రోజుకి 7000 సర్వీసులు నిర్వహించవలసివస్తున్నాయి.

ఒక రైలు పోయేందుకు, మరో రైలు వచ్చేందుకు పున్న 80 సెకండ్ల కాలవ్యవధిని 73 సెకండ్లకు తగ్గించేందుకు ప్రస్తుతం సోవియట్ ఇంజనీర్లు కృషి చేస్తున్నారు.

1976-80 మధ్యకాలంలో మెట్రో రైలు మార్గాన్ని ప్రస్తుతంవున్న 165 కిలోమీటర్ల నుంచి 16 కిలోమీటర్లకు పెంచుతారు. అలాగే స్టేషన్ల సంఖ్యకూడా పెంచుతారు. 1980 నాటికి చెకిగే చూస్కో జనాభా వున్న వస్తిలో వుండకొని యీ విస్తరణ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

మాస్కోనగర భవిష్యత్తు జనాభా పరిపోయేవరకూ 320 కిలోమీటర్ల మెట్రో మార్గాన్ని నిర్మించాలనే ప్రణాళికసోవియట్ ఎన్నికలు కలయచుకేశారు.

లుపటే మెట్రోలో గత అనేక సంవత్సరాలుగా అనేకమార్పులు జరుగుతున్నప్పటికీ ఒక్కటిమాత్రం మారలేదు. అదేమిటంటే వాస్తే అనేక సంవత్సరాలుగా మెట్రో వాస్తే నడుపుతూ పోయేదే.

ఎటువంటి రద్దు లేకుండా ఉచితంగా ప్రయాణం చేసే ఆంగీకులు, వృద్ధుల కొరకు మాగ్నెటిక్ పంచ్ కార్డును ప్రవేశ

"చాచా నెహ్రూ"

(విశాలాంధ్ర విలేకరి)

బంగ్లూరు, నవంబరు 16

నెహ్రూకు పిల్లలంటే అమితమైన ప్రేమ అని, అందుకే పిల్లలు ఆయనను "చాచా నెహ్రూ" అని పిలుస్తారని ఆర్థిక మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు పేర్కొన్నారు.

నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఎ.పి.యం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఒక సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా పాటించడం జరుగుతుందని ఆయన అన్నారు.

క్రమశిక్షణాయుతమయిన సమాజికను, అలవరచుకోవలసిందిగా ఆయన విద్యార్థులను ఉద్బోధించారు.

అంతకుముందు, జిల్లా కలెక్టరు శ్రీ కె. స్వామినాథ్ యస్. సి. సర్వీస్ వందనాన్ని స్వీకరించారు. లెఫ్టినెంట్ పరశాత్ దీనిని నిర్వహించారు.

ఈ ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థానిక హైస్కూళ్లలో మరో క్రీడల్ని నిర్వహించారు. క్రీడలు నిర్వహించారు.

అంతకు ముందు శ్రీ స్వామినాథ్ జాతీయ జెండాను ఎగుర వేశారు. క్రీడలు ప్రారంభోత్సవం చేశారు.

డి.ఆర్.ఓ. శ్రీ నారాయణరెడ్డి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కాంతమూర్, ఇతర కలెక్టరు శ్రీ పంచన్, కార్యాల ప్రిన్సిపాళ్లు అధికారులు, అనధికారులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

ఉత్సవానికి ముందుగా కలెక్టర్ సమక్షాన "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" గీతాన్ని ఆలపించారు.

పిల్లలకు ఆహార పొట్లాలు పంపిణీ

ఇక్కడి తూర్పు క్రిస్టియన్‌పాలెంలోని పిల్లలకు కలెక్టర్ సక్రమణి శ్రీమతి శ్రీ స్వామినాథన్ 400 ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాన్ని స్థానిక మహిళా మండలి నిర్వహించి చేసింది.

డాక్టర్ శ్రీమతి సుందరం మహిళామండలి సభ్యులు ఇంటింటా పాల్గొన్నారు.

100 మంది పిల్లలకు పట్టలుకూడా పంపిణీ చేశారు.

మంగళగిరిలో పేరుకుపోయినచేనేతనిల్వలు

తక్షణ చర్యలకై శ్రీ చిమ్మన నాగభూషణం విజ్ఞప్తి

మంగళగిరి, నవంబరు 16

మంగళగిరిలో చేనేతబట్ట నిల్వలు పేరుకుపోయి మార్కెట్ పీడిస్తు పని చెప్పలేని స్థితి ఎర్పడింది.

మంగళగిరిలోవున్న 6 వేల మగ్గాలలో కో-ఆపరేటివ్ సొసైటీక్రింద పనిచేసే 100 మగ్గాలు మినహా మిగిలినవి నూటికి తొంభై మగ్గాలు మార్కెట్ పీడ్చువర్ధ పనిచేయాల్సి వచ్చి కొద్ది మంది స్వతంత్రంగా బట్ట తయారుచేసి అమ్ముబడుతాయి.

ఏనాడు మార్కెట్ పీడ్చువర్ధ బట్ట నిలవలు చేరుకొని పోయాయి. సుమారు రు. 70 లక్షల విలువగల చీరలు, రు. 4 లక్షల విలువగల అమెరికన్ షర్టింగ్, బట్ట నిల్వ పేరుకొని వున్నది.

చేనేత కార్మికులకు పని చూపించాలంటే కనీసం గిట్టుబాటు ధర కైనా నిలవబట్ట విడుదల అయితే గాని పని చూపించలేమని ఏప్రిల్ నెలకు పని చూపించడానికి చేనేత బట్ట మార్కెట్టును పెట్టితే 7 గజాలచీరకు రు. 4 నష్టంతో అమ్మవలసి వస్తున్నదని అంటున్నారు. ఈ గడ్డు పరిస్థితిలో చిక్కుకున్న మార్కెట్ పీడ్చువర్ధ నిలవపడక పీడర్లుగా తయారవుతున్నారు. కొందరు అసలు వ్యాపారం మానుకొంటున్నారు. చేనేత బట్ట పరిస్థితి మాంద్యంలో పాటు, నూలు, రంగుల ధరలు పెరుగుదల కారణాలు చేనేత కార్మికులు మరింత దుస్థితికి గురవుతున్నారు.

నూలు ధరలు 1975 నవంబరు నుండి 76 నవంబరు నాటికి:

60 నెంబరు తెలుపు పై పీర్‌పల్-

రు. 96 నుండి రు. 133 కు,

రామకృష్ణపల్ రు. 97 నుండి రు. 123 కి,

కార్నెడ్ రామకృష్ణ రు. 86 నుండి రు. 124 కు,

40 నెంబరు స్వామిజి పల్ రు. 69 నుండి రు. 99 కి

ఓ. పి. టి. పల్ రు. 60 నుండి రు. 91 కు పెరిగాయి.

రంగుల ధరలు:

గ్రీన్ రు. 400 నుండి 500 కి,

బ్లూ రు. 300 నుండి రు. 400 కు,

పైలెట్ రు. 300 నుండి రు. 500 కి,

పెరిగాయి.

ఈ పరిస్థితిలో వెంటనే చేనేత కార్మికులకు పని కల్పించడానికి, మార్కెట్ పీడ్చువద్ద వున్న అక్షలాది రూపాయలు విలువగల చీరలు, ఆమెరికన్ షర్టింగు విలువలకు తగు చర్యలు తీసుకొనాలని పట్టణ చేనేత కార్మికసంఘ కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

నూలు ధరలు అదుపులో పెట్టేందుకు 1976 సంవత్సరం స్థానిక నూలుధరలు తగ్గించాలని, రంగులు, రసాయనాలను దారాలను మార్కెట్టులు విడుదల అయ్యేందుకు తగు శర్యలు తీసుకొనాలని, చేనేత బట్ట ఎగుమతులకు విదేశాలలో వున్న మార్కెట్టు అవకాశాలను పరిశీలించి అందుకనుగుణమైన బట్ట తయారీకి తగు చర్యలు తీసుకొనాలని, మొత్తం చేనేత పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభం నివారణకు సహకార రంగాన్ని అభివృద్ధిపరుస్తూనే ప్రస్తుతం సహకార రంగం బయటపున్న సుమారు 90 మంది చేనేత కార్మికుల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకొనాలని ఆయన కోరారు.

పరికోతల ద్వారా వ్యవసాయ కార్మిక సంఘ నిధి

చుక్కలూరు, వాతపర్తిపురం గ్రామాల్లో

తెనాలి, నవంబరు 16

తెనాలి తాలూకా చందలపాడు గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ ఆధ్వర్యాన యీ నెల 12 వ తేదీన 90 మంది వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, దళితులు, 5 ఎకరాల 27 సెంట్లలో పరికోతలేసి, సచ్చిన రు. 236-25 వ్యవసాయ కార్మిక సంఘ నిధికి సమర్పించారు.

అంతేగాక గ్రామ పార్టీ శాఖకై మరో 4 ఎకరాల 80 సెంట్లలో పరికోతలు రు. 216 సంపాదించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనవలసి ఎంతో ఉత్సాహంతో కృషి చేసింది.

పాతపాడుకుదురులో

దివి తాలూకా పాత పాడుకుదురు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం 26 మంది స్త్రీలు 42 మంది గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ ఆధ్వర్యాన 4 ఎకరాల 30 సెంట్లలో పరికోతలు లేసి రు. 170 లను వ్యవసాయ కార్మిక సంఘ నిధికి సమర్పించారు.

పాలపర్తి, నివాలలో ఉత్సాహంతో

పాలపర్తి, నివాలలో ఉత్సాహంతో సాగిన యీ కార్యక్రమానికి గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి శ్రీవెన్న రామచంద్రరావు, శ్రీయుతులు నాదెళ్ల నాగయ్య, గొట్టిపోయిన వీరయ్య, సీతారామయ్య, గారపాటి చిన రామారావు, పీతా పెద రమణయ్య, గారపాటి రంగారావు, తాలూరి విద్యాధర పెద్దేశర్ కష్టినర్ శ్రీ గారపాటి రామారావు, నడుకుదురు మాణిక్యం, దేవభక్తుని సర్వేశ్వరరావు నాయకత్వం వహించారు.

శ్రీ ఈశ్వరరెడ్డి కొత్త చిరునామా

న్యూఢిల్లీ, నవంబరు 16

లోక్ సభలోని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ పి. ఈశ్వరరెడ్డి ఎల్లప్పుడూ ఈ క్రింది నివాసంగా మారిందని తెలుపుతున్నారు.

శ్రీ పి. ఈశ్వరరెడ్డి, ఎం. పి
12-ఎ, పికెట్ రోడ్,
న్యూఢిల్లీ-110001.

మంగళగిరిలో కుటుంబ నియంత్రణ

5 కోణాల్లో 670 ఆపరేషన్లు

మంగళగిరి, నవంబర్ 15

మంగళగిరిలో యీ నెల 5 వ ప్రారంభ నుండి కుటుంబ నియంత్రణ కేంద్రంలో 9 వ తేదీ నాటికల్లా పేర్లనమ, ట్యూబెక్టమీ ఆపరేషన్‌లు మొత్తం 670 దాకా జరిగాయి.

ఇన్నిటికే లక్ష్యాన్ని మించిన యీ కేంద్రాన్ని పెడికల్ ఆఫీసర్ డా॥ టి. సుధీర్ నిర్వహిస్తున్నారు.

వ్యవసాయంలో అధునాతన ఉత్పత్తిరకాల ప్రదర్శన

హైదరాబాదు, నవంబర్ 16

వ్యవసాయ రంగంలో యిటీవల వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అందులోనూ ప్రాయోగిక కేంద్రాలలో రూపొందించే ప్రత్యేకించి పంటరకాలకు చెందిన రకాలను రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరేట్ ఫీల్డ్ సిబ్బంది మెచ్చిన రాజేంద్ర నగర్‌లో ప్రదర్శన ఏర్పాటుచేశారు.

ఈ ప్రదర్శనను రాజేంద్ర నగర్, హిమాయత్‌నగర్ సమితులలోని సుమారు 5000 మంది రైతులు తిలకించారు.

'రైతుల దినోత్సవం' సందర్భంగా గాంధీ భవన్‌లో ప్రదర్శన ఏర్పాటు చేశారు. నీటి పారుదల, విద్యుత్ శాఖలు నీటిని ఎర్పాటు చేశాయి.

ప్రదర్శనలో 2.71 లక్షల హెక్టార్లకు నీటి సరఫరాచేసేందుకు నీటియిస్తు 20 కోట్ల రూపాయలతో నిర్మించబడ్డ జోడంపాలు బహుద్దేశ్య సారక ప్రాజెక్టు నమూనా తరహాలో కనిపిస్తుంది.

ప్రాజెక్టుకుసంబంధించి 100 కిలోమీటర్ల పరిధిలో, 188 గిరిజన గ్రామాలలో ఇరవైకి కాలువల నమూనాలు కూడా చూపబడ్డాయి. నీటితోపాటు ఆణు, తర్మల్ విద్యుత్ కర్మాగారాల దర్శనాన్ని ఇంజన్ల నమూనాలు కూడా ప్రదర్శించారు.

పోచంపాడు ప్రాజెక్టుకు ప్రభుత్వం నుండి రు. 34.32 కోట్లు, గోదావరి ఆనకట్టకు రు. 6 కోట్లు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రు. 136 కోట్లు అధికంగా కేటాయించినట్లు ప్రదర్శనలో తెలిపారు.

భారత్-చైనాల సమ్మేళనాలు పాక్‌కు శ్రేయోదాయకమే

పాక్ ప్రధాని భుట్టో పత్రికా ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, నవంబరు 16

భారత్ - చైనాల మధ్య సంబంధాలు మెరుగుపడితే తమ పాకిస్తాన్ కూడా ప్రయోజనాలందుతాయని పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో ఒక పత్రికా ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. పాక్ రేడియో విస్తృత పరచింది.

చైనా-భారత సంబంధాలు మెరుగుపడటం తమకు ఆనందదాయకమని ఆయన అన్నారు.

విద్యుత్ సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 16

కేంద్ర విద్యుత్‌శక్తి సేవ్యాపారంగా విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాల్లో తమకార్యకలాపాలను విస్తరించడానికి వీలుకల్పించే 1976 విద్యుత్ (సవరణ) సవరణ బిల్లును నిన్న పార్లమెంటు ఆమోదించింది.

తాజాగా విద్యుత్ రంగాన్ని రూపొందించడంలో దాదాపు పదహారేళ్ల క్రితం ఏర్పడిన కేంద్ర విద్యుత్ సంస్థను పటిష్టంచేసేందుకు కూడా ఈ బిల్లు ఉపకరిస్తుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద నెలకొల్పే జనరేటింగ్ కంపెనీలను నియంత్రణ చేసే అధికారం యీ చట్టంద్వారా కలుగుతుంది.

ఇండస్ట్రియల్ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వర్‌ప్రసాద్ చట్టాన్ని సమర్థిస్తూ జనరేటింగ్ కేంద్రాలు నెలకొల్పే అధికారం యీ చట్టంద్వారా రాష్ట్రప్రభుత్వాలకు మాత్రమే వుండబోదన్నారు.

రాష్ట్రప్రభుత్వాల చేత ఈ లోపం కలిగించినట్లయితే కేంద్రప్రభుత్వం వారలాంటి నెలకొల్పలేని సమయంలో కేంద్రప్రభుత్వం జనరేటింగ్ కార్యక్రమాన్ని చేపడుతుంది.

దేశంలో ముఖ్యంగా పల్లెటూళ్ళకు రాష్ట్రాలే మినహా విద్యుత్ సరఫరా వర్తించేలా మెరుగ్గా వుండాలని మంత్రి చెప్పారు.

వ్యవసాయరంగానికి సంబంధించి గ్రామీణ విద్యుదీకరణ గరిష్ట పరిధిలోకు పొందడానికి సంపన్నవర్గాలు విద్యుదీకరించడానికి ప్రాధాన్యత యివ్వాలని గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలను కోరుతూ జరిగిన ప్రొఫెసర్ ప్రసాద్ తెలిపారు.

వ్యవసాయ నిరోధించడం ద్వారా లభ్యమవుతున్న విద్యుత్‌ను గరిష్ట స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరత ఎంతైనా వుందని ఆయన వాక్రుపించారు.

ఎనిమిదిగంటల విద్యుత్ సరఫరాను అందరాయం కలగనివిధంగా గ్రామీణ విద్యుదీకరణ సమర్థవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

మణిపూర్‌లోని లోక్‌తక్ జల విద్యుత్ కేంద్రాన్ని ప్రస్తావిస్తూ, అనివార్యమైన మారుగర పునరావాసాలలో దాని సమస్యకు పరిష్కారం చేస్తుందని, ఈ సమస్యలను నిపుణుల కమిటీ పరిశీలిస్తుందని ఆయన పేర్కొన్నారు.

సమూనిసు సభ్యులు

శ్రీ జె.ఎస్. ఆనంద్ డిమాండ్

మొదటి చట్టాన్ని సవరించే సమగ్ర బిల్లును ప్రభుత్వం తూచాలని, జాతీయ విద్యుత్ గ్రిడ్‌ను నెలకొల్పి, ప్రస్తుత అన్న ప్రయోజిత రంగ విద్యుత్ కేంద్రాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సమ్యూనిస్టు సభ్యులు శ్రీ జె. యస్. ఆనంద్ చర్చను ప్రారంభిస్తూ డిమాండ్ చేశారు.

కేరళలో మరిన్ని విద్యుత్ కేంద్రాలను నెలకొల్పాలని శ్రీమతి లీలాదామోదర మీనన్ (కాం) డిమాండ్ చేశారు.

వ్యవసాయదారులు విద్యుత్ కూడా యివ్వాలని ప్రతిపక్షాలవారు సూచించారు.

ఇంకా శ్రీయుతులు యస్.పాలకృష్ణన్ (కాం), యస్. ఎన్. ముదిగౌడర్ (కాం), హెచ్. యస్. నరసిమ్మయ్య (కాం) వి. రామయ్య (కాం), శ్రీమతి సుశీలా అధికారి (కాం), కె. కె. నాయర్, (కాం), రణజీత్‌సింగ్‌లు అధికారులు చర్చలో పాల్గొన్నారు.

తూచుంపడమర

ఆడ్యాలు మాటలకు అర్థం తప్పుగా అని అయోమయం కలిపివేయడాన్ని ఎంచేస్తుంది:

"ఆడ్యా-మగవారు మాట్లాడే మాటలు యథేచ్ఛగా ఉపయోగించడం."

మహిళాలోకం ప్రియనాయిక
చంద్రకళ!
యువతరం అభిమాన
నాయకుడు రంగనాథ్!
కుటుంబ స్త్రీలకే కాదు! యువతరాన్ని
కూడా ఆకర్షిస్తున్న చక్కని చిత్రం!
శివప్రసాద్ మూవీస్
ఒకదీపం వెలిగింది
చిత్రకథ-సంగీతం-శ్రీనివాసరావు
నిర్మాత
వేగధ్వనిమూవీస్ పతాకం
ఆంధ్రా-మద్రాసు-పూర్తి లోకేషన్
MVFANG


18-11-76 రాత్రి 9-30 గం॥లకు విజయవాడ, హైదరాబాదు ఎంబసీ థియేటర్లలో మరియు మండల కేంద్రాలలో 'ఒక దీపం వెలిగింది' చిత్రంపై మహిళలు జరిపిన ఇంటర్వ్యూ ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

భర్తకా లేక భార్యకా?

ముజఫర్‌పూర్, నవంబరు 16

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స ఎవరు చేయించుకోవాలి, భర్తా లేక భార్యా? ఇది ఎంతోమంది దంపతుల్లో గందరగోళం కల్పిస్తున్నదని శ్రీ నవల్ కిషోర్ సిన్హా ఎం. పి. (కాం) అన్నారు.

ఇక్కడ రెండురోజులపాటు జరిగిన కుటుంబ నియంత్రణ శిబిరం ముగింపు సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని దపాడి బ్లాకులో భర్తలు శస్త్ర చికిత్స చేయించుకోవాలని కోర్కెలు, భార్యలు శస్త్రచికిత్స చేయించుకోవాలని భర్తలు పట్టుబడుతున్నారని శ్రీ సిన్హా అన్నారు.

భర్తను నష్టపరిచి చేయడంలో విపరీతమైన ఒకరకమైన ఇష్టమేగాక పారిపోయినపుటుపట్టిటి తెలుసునని, అందుకే చివరకు ఆమె శిబిరానికి వెళ్ళి శస్త్ర చికిత్స చేయించుకున్నారని, ఆ క్యాంపులో జరిగిన 500 శస్త్ర చికిత్సలలో అత్యధికం ట్యూబెక్టమీ అవసరమున్నవి, మిగిలినవి నసబందీ ఆపరేషన్లు అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు

వాయిదాకు అధికారం

న్యూఢిల్లీ, నవంబరు 17

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు వాయిదా వేసేందుకు అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టోకు అధికారం కల్పిస్తూ ప్రధాన సంస్థ ప్రకటించింది.

ఎన్నికలు ఎప్పుడు జరుపుతారో పార్టీల నేతల్తో చర్చించి అధ్యక్షుడు నిర్ణయిస్తారని ఆయన అన్నారు.

ఆయన ఎన్నికలు ఎప్పుడు జరిగేది కూడా చెప్పలేనని అన్నారు.

పార్టీల నాయకులు ఎన్నికలు చట్టాన్ని సంప్రదించి సమగ్ర పరిశీలన జరిపి ప్రధాన సంస్థ ప్రకటించింది.

నాణ్యమైన ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి

మంత్రి మాలవ్యా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16

పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వినియోగించే ఎలక్ట్రిక్ బల్బుల, తయారు, కాగితంతో నుండేటట్లు ప్లాస్టిక్ వస్తువులను ఉత్పత్తిచేయాలని చేతలో ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తిదారులను పెట్రోలియం కాబినెట్ మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా కోరారు.

ప్లాస్టిక్ ఉత్పత్తిదారుల ఎసోసియేషన్ నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పెట్రోలియం మరియు ప్లాస్టిక్ వస్తువుల ధరల పరిధిలో ఉన్నవి ఎలా పెరిగాయో వివరించి, ప్రజలు వీటిని కొనుగోలు చేయడం కష్టమైపోయిందని అన్నారు.

వ్యవసాయదారులు, నీటి సరఫరా, ఆహార, చేపలు నిల్వ చేయడంలోనే కాకుండా ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి మరిన అవకాశాలున్నాయని ఆయన చెప్పారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్, అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి.రామచంద్రరావు. ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 1138/57